


# గౌతమ్ న్యూస్

తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 259, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, మంగళవారం - 29 - అక్టోబర్ - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

### యానిమేషన్, గేమింగ్ రంగంలో

## భారత్ విజయాలు..



2

అభివృద్ధిలో భారతదేశం ప్రపంచ స్థాయిలో గుర్తింపు

రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటు

యానిమేషన్ ప్రపంచంలో విప్లవం

### గాజాపై మళ్లీ విరుచుకుపడిన

## ఇజ్రాయెల్.. 45 మంది మృతి



2

హైదరాబాద్ : ఇరాన్పై ప్రతీకార దాడులకు దిగిన తరువాతి రోజే గాజాపై ఇజ్రాయెల్ దళాలు దండెత్తాయి. ఉత్తర గాజాలోని బీట్ లాహియాలో 6 భవనాలు లక్ష్యంగా జరిపిన దాడిలో 45 మంది మృతి చెందారు. పాలస్తీనాపై గ్రౌండ్ ఆపరేషన్స్, ఎయిర్ స్ట్రైక్స్ ద్వారా అక్కడి మొత్తం జనాభా నిర్మూలనకు జరుగుతున్న వ్యవస్థీకృత దాడులను నిలువరించేలా అమెరికా కల్పించుకోవాలని అమెరికన్ ఇస్లామిక్ రిలేషన్స్ కౌన్సిల్ పిలుపునిచ్చింది.

## చంద్రయాన్-4, 5లపై ఇస్రో కీలక ప్రకటన



2


రానున్న దశాబ్దంలో స్పేస్ ఎకానమీలో ప్రపంచ భాగస్వామ్యంలో భారత్ కనీసం10 శాతం మేర సహకారం అందించాలి

ప్రస్తుతం భారత్ 2 శాతం మేర సహకారాన్ని అందిస్తోంది

### యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా

# ఏపీలో పారిశ్రామిక పాలసీలు

- అభివృద్ధి వికేంద్రీకరణ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు
- డిసెంబర్ నుంచి అమరావతి పనులు... 5 బిలియన్ డాలర్లతో క్యాపిటల్ రీజియన్ అభివృద్ధి
- ఆర్థిక రాజధాని విశాఖపట్నంలో యావియేషన్ వర్సిటీ, డాటా సెంటర్ ఏర్పాటు
- శాన్ ఫ్రాన్సిస్కోలో పారిశ్రామికవేత్తలతో మంత్రి లోకేశ్ రౌండ్ టేబుల్ సమావేశం



అమరావతి: అభివృద్ధి వికేంద్రీకరణ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా తమ ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. యువతకు రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పించాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఆరు పాలసీలను ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని ప్రస్తావించారు. శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డి ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... ' నాలుగవసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు మీ నుంచి రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు కియా ఒక ఉదాహరణ. రాష్ట్రంలో ప్రస్తుతం పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం నెలకొని ఉంది. ఏపీలో దేశంలోనే 2వ అతిపెద్ద తీరప్రాంతం ఉంది. త్వరలో 4 కొత్త పోర్టులు రాబోతున్నాయి. కర్నూలు జిల్లాను డ్రోన్ వ్యాలీగా తీర్చిదిద్దాలని

## భారీగా పెరిగిన వంట నూనె ధరలు..




- దీపావళి పండగ ముందు సామాన్యులకు షాక్..
- భారీగా పెరిగిన వంటనూనె ధరలు
- గత నెలతో పోల్చితే 37 శాతం పెరిగిన పామాయిల్ ధరలు
- సన్‌ఫ్లవర్, ఆవనూనె ధరల్లోనూ ఇదే పరిస్థితి
- ధరల పెరుగుదలకు కారణమవుతున్న దిగుమతి సుంకాల పెంపు




అమరావతి: దీపావళి పండగకు ముందు సామాన్యులకు చిన్నపాటి బ్యాడ్‌న్యూస్. వంటనూనెల ధరలు భారీగా పెరిగాయి. ఎక్కువగా వినియోగించే పామాయిల్ ధరలు గత నెలతో పోల్చితే ఏకంగా 37 శాతం మేర పెరిగాయి. సన్‌ఫ్లవర్, ఆవనూనెల ధరలు కూడా గత నెలతో పోల్చితే 29 శాతం పెరిగాయి. పండగ సీజన్ వేళ ఈ ధరల పెరుగుదల సామాన్యుల బడ్జెట్‌లను ప్రభావితం చేయడం ఖాయంగా కనిపిస్తోంది. అలాగే వంటనూనెను అధికంగా ఉపయోగించే రెస్టారెంట్లు, హోటళ్లు, స్వీట్ షాపుల వ్యయాలు కూడా పెరగనున్నాయని 'టైమ్స్ ఆఫ్ ఇండియా' కథనం పేర్కొంది. ధరల పెరుగుదలకు దిగుమతి సుంకాల పెంపు ఒక కారణమని ప్రస్తావించింది. కేంద్ర ప్రభుత్వం గత నెలలో ముడి సోయాబీన్, పామాయిల్, సన్‌ఫ్లవర్ నూనెలపై దిగుమతి సుంకాలను పెంచింది. ముడి పామాయిల్, సోయాబీన్, సన్‌ఫ్లవర్ నూనెల దిగుమతి సుంకాలను

వివరాలు 2లో..

### తిరుమలలో పెరిగిన

## భక్తుల రద్దీ..

### శ్రీవారి దర్శనానికి 8 గంటల సమయం




తిరుపతి: దీపావళి పండుగ సెలవుల నేపథ్యంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీవారిని దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. కలియుగ ప్రత్యక్షదైవం, ఆపదమొక్కులవాడు వేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో 5 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. శనివారం రోజున టోకెన్లు లేని భక్తులకు దాదాపు 6 నుంచి 8 గంటలకు పైగా దర్శనానికి సమయం పడుతుంది. ఇక రూ.300 ప్రత్యేక దర్శనానికి 2 గంటలకు పైగానే సమయం పడుతోందని టీటీడీ అధికారులు పేర్కొన్నారు. భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఆదివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లలో భక్తులు ఎవరూ లేకపోవడంతో అధికారులు శ్రీవారి దర్శనానికి నేరుగా పంపుతున్నారు.శనివారం స్వామి వారిని 77,884 మంది భక్తులు దర్శించుకున్నట్లు తెలుస్తోంది. ఇక 27,418 మంది భక్తులు తలనీలాలు సమర్పించి స్వామివారి మొక్కులు తీర్చుకున్నారు.తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.327 కోట్లు వచ్చిందని టీటీడీ తెలిపింది.

# మెట్రో విస్తరణకు గ్రీన్ సిగ్నల్..

- హైదరాబాద్‌కు ఐకాన్‌గా నిలవబోతున్న సరికొత్త ప్రాజెక్టులు..
- మార్పు నినాదంతో పవర్‌లోకి వచ్చిన రేవంత్ సర్కార్..
- ఒకటా రెండా ఎన్నెన్నో సరికొత్త ప్రాజెక్టులు పట్టాలెక్కాయి
- హెచ్ఎండిఏ బేగంపేట, హకీంపేట డిఫెన్స్ ఎయిర్‌పోర్టుల్లో అండర్ పాస్ టన్నెల్స్ ప్రణాళికలు సిద్ధం
- ఎస్‌హెచ్ 1 రాజీవ్ రహదారి, ఎన్‌హెచ్ 44పై ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం



వివరాలు 2లో..




హైదరాబాద్: హైదరాబాద్ మహా నగరంలో మెట్రో విస్తరణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. మరో వైపు ఇంటర్నల్.. ఔటర్ రింగ్ రోడ్లు, ఎలివేటేడ్ కారిడార్స్.. ఇలా ఒకటా రెండా ఎన్నెన్నో సరికొత్త ప్రాజెక్టులు పట్టాలెక్కాయి. ఆ కోవలో ఇప్పుడు బిగ్ ప్రాజెక్ట్స్‌ను టేకప్ చేసింది హెచ్ఎండిఏ బేగంపేట, హకీంపేట డిఫెన్స్ ఎయిర్‌పోర్టుల్లో అండర్ పాస్ టన్నెల్స్ ప్రణాళికలు సిద్దం. మార్పు నినాదంతో పవర్‌లోకి వచ్చిన రేవంత్ సర్కార్.. ట్రాఫిక్ సమస్యల పరిష్కారంలో తన మార్క్ చాటుకుంటోంది. ఇటీవలే కేబీఆర్ పార్క్ జంక్షన్ నుంచి ఐదు అండర్ పాస్ ఫ్లై ఓవర్లు, కేబీఆర్ పార్క్ చుట్టూ రేడియల్ రోడ్ల విస్తరణకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక హైదరాబాద్‌కు తెలంగాణ జిల్లాలకు రోడ్ కనెక్టివిటీని పెంచేలా ఇప్పటికే ఎస్‌హెచ్ 1 రాజీవ్ రహదారి, ఎన్‌హెచ్ 44పై ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోంది. ఐతే ఆ రెండు హైవేలపై నిర్మిస్తోన్న ఎలివేటెడ్ కారిడార్ల వల్ల బేగంపేట, హకీంపేట ఎయిర్ పోర్టుల నిర్వహణ సహా ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం వుంది. పరిష్కారంగా మారంగా అండర్ టన్నెల్స్ నిర్మాణాలకు సిద్ధమైంది హెచ్ఎండీఏ. ఇప్పటికే ప్రణాళికలు సిద్ధ చేసినట్లు కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు.



2లో

## స్కిల్స్ యూనివర్సిటీకి 'మేఘా' రూ.200 కోట్లు

సీఎస్ఆర్ కింద భవనాలు నిర్మించేందుకు సుముఖత

సీఎం రేవంత్‌రెడ్డితో సంస్థ ప్రతినిధుల సంప్రదింపులు

ప్రభుత్వంతో ఎంఓయూ

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' భవనాల నిర్మాణానికి మేఘా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎస్) సంస్థ ముందుకు వచ్చింది. యూనివర్సిటీ భవన సముదాయం నిర్మాణం కోసం సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) నిధుల నుంచి రూ.200 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచ స్థాయి లో అధునాతన వసతులు ఉండేలా మేఘా సంస్థ యూనివర్సిటీ భవనాలను నిర్మిస్తుంది. ఈ మేర కు సీఎం రేవంత్ రెడ్డితో 'మేఘా'ఎండీ కృష్ణారెడ్డితో పాటు

# జగన్ ఎప్పుడూ అలా చేయలేదు

- జగన్ రూటే సెపరేటు!

ఆయన ప్రతి పరామర్శ, ప్రతి ఓదార్పు రాజకీయ ప్రయోజనంతోనే ముడిపడి ఉంటుంది



వివరాలు 2లో..

విజయవాడ : పరామర్శలు, ఓదార్పులలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మాస్టర్స్ డిగ్రీ చేసి ఉంటారు. ఆయన ప్రతి పరామర్శ, ప్రతి ఓదార్పు రాజకీయ ప్రయోజనంతోనే ముడిపడి ఉంటుంది. అసలు జగన్ రాజకీయ ప్రస్థానం ఇలాంటి పరామర్శలతోనే ప్రారంభమైందని చెప్పవచ్చు. తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి మరణం తరువాత కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి వైసీపీ పార్టీని ఏర్పాటు చేసిన జగన్.. తన తండ్రి మరణాన్ని తట్టుకోలేక మరణించిన వారి కుటుంబాలను ఓదార్చడానికి అంటూ ఓదార్పు యాత్ర చేపట్టారు. అది సుదీర్ఘంగా సాగింది. రోజులు, వారాలు, నెలలు కాదు ఏళ్ల తరబడి సాగింది. సాధారణంగా ఎవరయినా చనిపోతే వారి ఆత్మీయులు వెంటనే వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పరామ ర్శించి ఓదార్చి వస్తారు.



## మేడారం సమ్మక్క, సారలమ్మ చిన్న జాతర తేదీలు ఖరారు

హైదరాబాద్: మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతర తేదీలు ఖరారయ్యాయి. ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని మేడారం మినీ జాతరను వచ్చే ఏడాది ఫిబ్రవరి 12వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు నిర్వహించాలని మేడారం పూజారులు నిర్ణయించారు. మేడారం జాతర రెండేళ్లకోసారి జరుగుతుంది. ఈ జాతరకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తారు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా అమ్మవార్ల దర్శనం కోసం వస్తారు. మేడారం జాతర జరిగిన ఏడాది తర్వాత చిన్న జాతరను నిర్వహిస్తారు. ఇది ఆనవాయతీగా వస్తోంది. ఈరోజు సమావేశమైన పూజారులు తేదీలను ప్రకటించారు. జాతరకు సంబంధించిన ఏర్పాట్లను ప్రారంభించాలని రాష్ట్ర దేవాదాయ శాఖను మేడారం పూజారుల సంఘం కోరింది.

# మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటుంది

- రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం
- స్థిరాస్తి వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం చేస్తున్నారు
- రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవుకాని, మూసీ పునరుజ్జీవనానికి మాత్రమే డబ్బులు ఉన్నాయి



వివరాలు 2లో..

హైదరాబాద్: స్థిరాస్తి వ్యాపారం కోసమే మూసీ పునరుజ్జీవం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌విమర్శించారు. రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవుకాని, మూసీ పునరుజ్జీవనానికి మాత్రమే డబ్బులు ఉన్నాయని చెప్పారు. మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటున్నదని విమర్శించారు.

## చంద్రయాన్-4, 5లపై ఇస్రో కీలక ప్రకటన

బెంగళూరు: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ సంస్థ భవిష్యత్ లక్ష్యాలను వెల్లడించారు. రానున్న దశాబ్దంలో స్పేస్ ఎకానమీలో ప్రపంచ భాగస్వామ్యంలో భారత్ కనీసం10 శాతం మేర సహకారం అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుందని ఆయన చెప్పారు. ప్రస్తుతం భారత్ 2 శాతం మేర సహకారాన్ని అందిస్తోందని ఆయన చెప్పారు. అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా ఆకాశవాణిలో (ఆల్ ఇండియా రేడియో) చేసిన స్మారక ఉపన్యాసంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేసినట్టు 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం పేర్కొంది. పెద్ద, చిన్న అనేక పరిశ్రమలు అంతరిక్ష రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిని వ్యక్తం చేస్తున్నాయని, వారిని భాగస్వామ్యం చేసేందుకు తగిన కృషి చేస్తామని చెప్పినట్టు తెలిపింది. ఈ కంపెనీలకు సహాయం, మార్గదర్శకత్వం చేస్తున్నామని సోమనాథ్ వెల్లడించారు. రానున్న సంవత్సరాలలో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. అంతరిక్షానికి మనిషి పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్'ను 2026లో చేపట్టే అవకావం ఉందని ఆయన చెప్పారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 మరో రెండేళ్ల తర్వాత అంటే 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు.

చంద్రయాన్-5పై కీలక ప్రకటన

ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌పై కూడా సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ మిషన్‌ను వచ్చే ఏడాది ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు. ఈ మిషన్ అసలు పేరు లుపెక్స్ లేదా 'లునార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్' అని చెప్పారు. అయితే ఈ ప్రయోగాన్ని ఎప్పుడు చేపడతారన్న సమయాన్ని ఆయన వెల్లడించలేదు. అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2025లో ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టుని చంద్రయాన్-5గా సోమనాథ్ పేర్కొన్నారు కాబట్టి చంద్రయాన్-4 పూర్తయిన తర్వాత 2028లో చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి. చంద్రయాన్-5 ప్రాజెక్ట్ చాలా భారీ మిషన్ అని, ఈ ప్రాజెక్టులో భారత్ ల్యాండర్ అందించనుండగా, జపాన్ రోవర్‌ను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. చంద్రయాన్-3లోని రోవర్ బరువు కేవలం 27 కేజీలే ఉండగా.. చంద్రయాన్-5లో రోవర్ బరువు ఏకంగా 350 కిలోలు ఉండనుంది.

## స్కిల్స్ యూనివర్సిటీకి 'మేఘా' రూ.200 కోట్లు

మొదటి పేజి తరువాయి

సంస్థ ప్రతినిధుల బృందం సచివాలయంలో సంప్రదింపులు జరిపింది. ముఖ్యమంత్రితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్ర మార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్‌యాదవ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. అకడమిక్ బిల్డింగ్, వర్క్ షాపులు, తరగతి గదులతో పాటు హాస్టల్ భవనాలు నిర్మిస్తామని కంపెనీ ఎండీ కృష్ణారెడ్డి తెలిపారు. ఇప్పటికే ఆర్కిటెక్ట్‌లతో తయారు చేయించిన యూనివర్సిటీ భవన నిర్మాణ నమూ నాలను, డిజైన్లను ఈ సమావేశంలో ప్రదర్శించారు. వారం రోజుల్లోగా భవన డిజైన్లకు తుది రూపు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నవంబర్ 8వ తేదీ నుంచి వర్సిటీ భవనాల నిర్మాణ పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం తరఫున అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వంతో మేఘా సంస్థ శనివారం అవగాహన ఒప్పందం (ఎంవోయూ) చేసుకుంది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు సమక్షంలో ఎంవోయూపై సంతకాలు జరిగాయి. హైదరాబాద్ శివారులోని కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేటలో 57 ఎకరాల విస్తీర్ణంలో యూనివర్సిటీ నిర్మాణానికి సీఎం రేవంత్ ఇటీవల భూమి పూజ చేసిన సంగతి తెలిసిందే.

## భారీగా పెరిగిన వంటనూనె ధరలు

మొదటి పేజి తరువాయి

సన్‌ఫ్లవర్ నూనెల దిగుమతి సుంకాలను 5.5 శాతం నుంచి 27.5 శాతం వరకు పెంచిందని పేర్కొంది. ఇక శుద్ధి చేసిన వంట నూనెలపై సుంకాన్ని 13.7 శాతం నుంచి 35.7 శాతానికి పెంచిందని వివరించింది. పెరిగిన సుంకాలు సెప్టెంబర్ 14 నుంచి అమల్లోకి వచ్చాయని తెలిపింది. వంటనూనెల ధరల పెరుగుదలపై అధికారులు స్పందిస్తూ గత నెలలో ముడి పామాయిల్, సోయాబీన్, పొద్దుతిరుగుడు నూనెల ధరలు వరుసగా 10.6 శాతం, 16.8 శాతం, 12.3 శాతం మేర పెరిగాయని పేర్కొన్నారు. దేశంలో వంటనూనెల డిమాండ్‌లో 58 శాతం దిగుమతి అవుతోందని, భారత్ రెండవ అతిపెద్ద వినియోగదారుగా ఉందని ప్రస్తావించారు. కాగా దిగుమతి సుంకాలను ఇప్పట్లో తగ్గించే అవకాశం లేనందున వినియోగదారులు రాబోయే కొద్ది నెలల పాటు అధిక ధరలను భరించాల్సిన రావచ్చు. ఇక కొత్త సోయాబీన్, వేరుశెనగ పంటలు అక్టోబర్ నుంచి మార్కెట్‌లలోకి వస్తాయని భావిస్తున్నారు.

## మెట్రో విస్తరణకు గ్రీన్ సిగ్నల్..

మొదటి పేజి తరువాయి


ఇప్పటికే ప్రణాళికలు సిద్ధ చేసినట్లు కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తెలిపారు. బేగంపేట ఎయిర్‌పోర్ట్ దగ్గర దాదాపు 600 మీటర్ల పొడవున అండర్ టన్నల్ తవ్వి, ఎలివేటెడ్ కారిడార్ కు కనెక్ట్ చేస్తారు. ఈ ప్రాజెక్టుకు వ్యయం అంచనా 1580 కోట్లు. ఈ మొత్తం ఎలివేటర్ కారిడార్ కోసం దాదాపు 73 ఎకరాలు అవసరం. అందులో ఇప్పటికే 55.85 ఎకరాలు డిఫెన్స్ ల్యాండ్, 8.41 ఎకర్స్ ప్రైవేట్ ల్యాండ్ ను కేటాయించారు. ఇక రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్‌కు కనెక్ట్ చేస్తూ హకీంపేట డిఫెన్స్ ఏయిర్‌పోర్ట్‌లో అండర్ టన్నల్ పాసింగ్‌కు ప్రణాళికలు చేసింది హెచ్ఎండిఏ. దాదాపు 400 మీటర్ల పొడవున నిర్మించే అండర్ టర్నల్ ప్రాజెక్ట్ వ్యయ అంచనా 2232 కోట్లు. కావాల్సిన భూమి 197 ఎకరాలు. ఇందులో 113 ఎకరాలు డిఫెన్స్ ల్యాండ్.. మరో 83 ఎకరాలు ప్రయివేట్ ల్యాండ్ అవసరమని నిర్ణయించారు.ఈ ఎలివేటెడ్ కారిడార్ కరీంనగర్ కు వెళ్లే హైవేకు కనెక్టివిటీ కానుంది. అదీ సంగతి. దూరం-బారం తగ్గిస్తూ ప్రజలకు ప్రయాణాన్ని సులభతరం చేయడం సహా అభివృద్ధికి వారధిగా సరికొత్త ప్రాజెక్టులు హైదరాబాద్‌కు ఐకాన్‌గా నిలవబోతున్నాయి.

## పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి కేంద్రం నుంచి రూ.900 కోట్లు - పురంధేశ్వరి



అమరావతి: పోలవరం డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి కేంద్రం నుంచి రూ.900 కోట్లు ఇస్తున్నట్లు ప్రకటించారు బీజేపీ ఎంపీ పురంధేశ్వరి. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు ఎంపి పురంధేశ్వరి సమక్షంలో పార్టీలో చేరికలు జరిగాయి. ఈ సంర్భంగా పర్చూరు నియోజకవర్గం నుంచీ భారీగా బిజెపి తీర్థం పుచ్చుకున్నాయి వైసీపీ శ్రేణులు. ఈ సందర్భంగా పురందేశ్వరి మాట్లాడుతూ ఏపీకి కేంద్రం సహకారం అందిస్తోందని తెలిపారు. అమరావతికి 15 వేల కోట్లు కేంద్రం ఇస్తుంటే.. హడ్కో కూడా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ ఇస్తున్నారని పేర్కొన్నారు. అమరావతిని నాలుగు ప్రధాన నగరాలతో అనుసంధానిస్తూ రైల్వే లైన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పోలవరానికి వెచ్చించిన ప్రతీ పైసా కేంద్రం నుంచీ వచ్చినదే.. డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి 900 కోట్లు ఇస్తున్నారన్నారు. గ్రామీణాభివృద్ధి కి 7800 కోట్లు కేంద్రం ఇచ్చిందని, 4800 కోట్లు రోడ్లు వేయడానికి కేంద్రం సహకరిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారని తెలిపారు. సబ్ కే సాత్, సబ్ కా వికాస్ కు ఇది నిదర్శనం ధృడమైన నిర్ణయాలు తీసుకోగలిగే నాయకత్వాన్ని మోదీ అందించారని తెలిపారు.

## తైవాన్‌కు ఆయుధాలు విక్రయించేందుకు అమెరికా అంగీకారం.. తీవ్రంగా ఖండించిన చైనా



చైనా-తైవాన్: చైనా-తైవాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో తైవాన్‌కు 200 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాల విక్రయానికి అమెరికా అంగీకరించింది. ఈ ఒప్పందాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. వీటిని తక్షణం నిలిపివేయాలని కోరింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. తైవాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ ప్రకటనలో పేర్కొంది. 'తైవాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలి. తైవాన్ జలసంధిలో శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీసే ప్రమాదకరమైన చర్యలను వెంటనే ఆపాలి. చైనా తన జాతీయ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటుంది' అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది. మరోవైపు ఆయుధాల విక్రయంపై తైవాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. చైనా బెదిరింపుల నేపథ్యంలో మాతృభూమిని రక్షించుకునే బాధ్యత తమకు ఉందని వెల్లడించింది. కాగా తైవాన్ తమ దేశంలో భాగమని బీజింగ్ ఎప్పటి నుంచో వాదిస్తోంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఇటీవల తమ దేశం చుట్టూ 153 చైనా సైనిక విమానాలు చక్కర్లు కొట్టినట్లు తైవాన్ రక్షణశాఖ వెల్లడించింది. అంతేగాక యుద్ధానికి సిద్ధం కావాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తన దళాలకు పిలుపునిచ్చినట్లు ఆ దేశానికి చెందిన మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో తైవాన్‌కు 200 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాల విక్రయానికి అమెరికా అంగీకారం తెలిపింది. ఈ ఒప్పందం చైనాకు మింగుడు పడటంలేదు.

# యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఏపీలో పారిశ్రామిక పాలసీలు

మొదటి పేజి తరువాయి

కర్నూలు జిల్లాను డ్రోన్ వ్యాలీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి సంకల్పించారు. ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాలను ఎలక్ట్రానిక్స్ హబ్‌గా తయారు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఇప్పటికే దేశంలో తయారయ్యే సెల్ ఫోన్లలో 25 శాతం ఏపీలోనే తయారవుతున్నాయి. దేశవ్యాప్తంగా 50 శాతం ఏసీలు కూడా ఏపీలోనే తయారవుతున్నాయి. అభివృద్ధి వికేంద్రీకరణలో భాగంగా ప్రకాశం జిల్లాలో బయో ఫ్యూయల్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తున్నాం" అని అన్నారు.

డిసెంబర్ నుంచి అమరావతి రాజధాని పనులు

కృష్ణా, గుంటూరు క్యాపిటల్ రీజయన్‌లో 5 బిలియన్ డాలర్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. డిసెంబర్ నుంచి అమరావతి నిర్మాణపనులు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. "గోదావరి జిల్లాల్లో ఆక్వా ఎక్స్ ఫోర్ట్స్, పెట్రో కెమికల్స్, గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమలు, ఉత్తరాంధ్రలో కెమికల్, ఫార్మా రంగాలపై దృష్టిసారించాం. రాష్ట్రానికి ఆర్థిక రాజధానిగా ఉన్న విశాఖపట్నంలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ డేటా సెంటర్ రాబోతున్నాయి. త్వరలో టీసీఎస్ సంస్థ తమ కార్యకలాపాలను ప్రారంభించబోతోంది. రాష్ట్రాన్ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు యువకుడైన సాయికాంత్ వర్మ నేతృత్వంలో ఈడీబీని పునరుద్ధరించాం. రాజకీయంగా జాతీయ స్థాయిలో కీలకపాత్ర వహిస్తుండటం ఏపీకి కలసొస్తోంది. భారత్‌లో డేటా రెవెల్యూషన్ రాబోతోంది. ఎలక్ట్రానిక్స్ రంగంలో 300 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వస్తాయని పారిశ్రామిక వర్గాలు అంచనా వేస్తున్నాయి. అందులో ఏపీ కీలకపాత్ర పోషించబోతోంది. ప్రధాని మంత్రి మోదీ 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా వికసిత్ ఆంధ్రప్రదేశ్ దిశగా రాష్ట్రం వేగవంతంగా ముందుకు సాగుతోంది. అమెరికాలోని వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు ఏపీకి వచ్చి రాష్ట్ర సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలి" అని మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు.



ఏపీ అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వండి: శ్రీకర్ రెడ్డి

శాన్ ఫ్రాన్సిస్కోలోని భారత కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డి మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేశ్ అనేక ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. అందులో భాగస్వామ్యం కావాలన్న ఉద్దేశంతో కాన్సులేట్ జనరల్ తరఫున రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన డ్రోన్ సమ్మిట్ అందరినీ ఆకట్టుకుందని ప్రస్తావించారు. కాగా ఈ సమావేశంలో ఇండియాస్పోరా ఫౌండర్ ఎంఆర్ రంగస్వామి, ఫాల్కన్ ఎక్స్ కో ఫౌండర్ రాజు ఇందుకూరి, గూగుల్ వైస్ ప్రెసిడెంట్ రావు సూరపనేని, ఏ5 కార్పొరేషన్ సీఈవో వినయ్ కృత్తివెంటి, అప్లయ్డ్ మెటీరియల్స్ సిటీఓ ఓం నలమాసు, పై డాటాసెంటర్ సీఈవో కల్యాణ్ ముప్పనేని, గ్లోబల్ ఇండస్ట్రీ ఎనలిస్ట్స్ సీఈవో రాంరెడ్డి, ఐటీ సర్వ్ అలయెన్స్ ప్రతినిధులు హరి గక్కని, సురేషే మానుకొండ, వినోద్ బాబు ఉప్పు, వినయ్ పర్చూరి, రిఫిక్స్ ఏసీ సీఈవో అనిరుథ్ రెడ్డి, క్లియర్ స్టోన్ వెంచర్ డైరక్టర్ విష్ మిశ్రా, టీసీఎస్ బిజినెస్ యూనిట్ హెడ్ కేశవ్ వర్మ, నడ్జ్ ఏఐ సీఈవో సారీన్ షా, వెస్ట్ బ్రిడ్జి క్యాపిటల్ వైస్ ప్రెసిడెంట్ రవి కన్నెగంటి, బాటా ప్రతినిధులు శ్రీమతి విజయ ఆసూరి, జయరామ్ కోమటి, సిలికానాంధ్ర ప్రెసిడెంట్ ఆనంద్ కూచిభొట్ల, కార్యదర్శి రాజు చామర్తి, హాస్ బిజినెస్ స్కూల్ డైరక్టర్ ప్రొఫెసర్ సోలోమన్ దార్విన్, సోలిక్స్ టెక్నాలజీస్ సీఈవో సాయి గుండవల్లి, ఐసెరా కో ఫౌండర్, ముద్దు సుధాకర్, టాల్ హాస్పటల్స్ సీఈవో కిషోర్ గాదిరాజు, ఏపీ ప్రతినిధి బృందం సభ్యులు కార్తికేయ మిశ్రా, సాయికాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## యానిమేషన్, గేమింగ్ రంగంలో భారత్ విజయాలు..



ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమంలో 115వ ఎపిసోడ్ లో మోదీ తన మనసులోని అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రధాని మోదీ తన ప్రసంగంలో అనేక కీలక విషయాల గురించి మాట్లాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి అక్టోబర్ 31న జరుగుతుందని అలాగే లార్డ్ బిర్సా ముండా 150వ జయంతి నవంబర్ 15వ తేదీన జరుగుతుందని పేర్కొన్న మోదీ వారి గొప్పతనాన్ని గుర్తు చేశారు.

అభివృద్ధిలో భారతదేశం ప్రపంచ స్థాయిలో గుర్తింపు

గత ఏడాది నవంబర్ 15వ తేదీన లార్డ్ బిర్సా ముండా జన్మదినం సందర్భంగా తాను ఆయన జన్మస్థలమైన జార?ండ్ లోని ఉలిహతు గ్రామానికి వెళ్లానని తెలిపారు. ఇక ఆ ప్రయాణం తనపైన చాలా ప్రభావం చూపించిందని ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. ప్రతి యుగంలోనూ భారతదేశం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని చెప్పిన ప్రధాని మోదీ అభివృద్ధిలో భారతదేశం అన్ని ప్రపంచ స్థాయిలో నెంబర్ వన్ స్థానానికి చేర్చడమే తన లక్ష్యమని తెలిపారు.

రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటు

ఈ సందర్భంగా మోదీ ఆయన మనసులోని భావాలను పంచుకుంటూ దీపావళి సందర్భంగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇటీవల జరిగిన రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటని మోదీ పేర్కొన్నారు. ఇక యానిమేషన్ రంగంలో విప్లవం తీసుకురావడానికి భారతదేశం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోదీ తెలిపారు.

యానిమేషన్ ప్రపంచంలో విప్లవం

చోట భీమ్ లాగా ఇతర యానిమేషన్ సిరీస్ కృష్ణ, బాల హనుమాన్, మోటు పట్లు వంటి వాటికీ కూడా ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారని, భారతదేశంలోని యానిమేటెడ్ పాత్రలు సినిమాలు, వాటి కంటెంట్ లో ప్రత్యేకమైనవని మోదీ అన్నారు. యానిమేషన్ రంగంలో భారతదేశం ఒక విప్లవాన్ని తీసుకురావడానికి తనవంతుగా కృషి చేస్తుందని ప్రధాని మోదీ తెలిపారు. యానిమేషన్ ప్రపంచంలో మేడిన్ ఇండియా, మేడ్ బై ఇండియా మెరుస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

గేమింగ్ రంగంలోనూ భారత్ ప్రగతి

ఇక భారత్లో గేమింగ్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత క్రీడలు ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు పొందుతున్నాయని ఆయన పేర్కొన్నారు . ఇక భారతదేశం టెక్నాలజీ అభివృద్ధిలో కూడా గణనీయంగా ప్రగతి సాధించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

మొబైల్ ఫోన్ల తయారీలో రెండవ అతిపెద్ద దేశంగా భారత్

భారతదేశం ఇప్పుడు మొబైల్ ఫోన్ల తయారీలో రెండవ అతిపెద్ద దేశంగా అవతరించిందని, వాటిని 85 దేశాలకు ఎగుమతి చేస్తున్న దేశంగా మారిందని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. చంద్రుని దక్షిణ ధ్రువం దగ్గర దిగిన మొదటి దేశంగా భారతదేశం అవతరించిందని మోదీ పేర్కొన్నారు. ఇవి మాత్రమే కాదు పిల్లల ఫిట్నెస్ పైన అధిక శ్రద్ధ చూపించడం సంతోషంగా ఉందని ప్రధాని మోదీ తెలిపారు. దేశంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై కూడా ప్రధాని మోదీ ప్రత్యేకంగా మాట్లాడారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

## మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటుంది



మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, లూటిఫికేషన్‌కే వ్యతిరేకమని చెప్పారు. హైదరాబాద్ నాచారంలో ఎస్టీపీని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కేటీఆర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగడంలో తమ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నదని చెప్పారు. పదేండ్లపాటు ప్రణాళికబద్ధంగా ఒక్కో రంగాన్ని సరిదిద్దుకుంటూ వచ్చామన్నారు. ఇంటింటికీ నీళ్లు ఇచ్చే తొలి రాష్ట్రంగా తెలంగాణను మార్చామని తెలిపారు. 'హైదరాబాద్‌లో తాగునీరు, కరెంటు కష్టాలు లేకుండా చేశామన్నారు. వర్షాలతో వరదలు పోటెత్తకుండా చర్యలు తీసుకున్నాం. కోట్ల రూపాయలతో సిటీలోని నాలాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీని అభివృద్ధి చేశాం. మూసీ నీరు శుద్ధి కోసం ఎస్టీపీలు ఏర్పాటు చేశాం. ప్రతిరోజు దాదాపు 20 కోట్ల లీటర్ల మురుగు నీటిని శుద్ధి చేసేలా చర్యలు తీసుకున్నాం. వందశాతం మూసీ నీటి శుద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. మురుగునీటి శుద్ధితో ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. సుమారు నాలుగు వేల కోట్లతో ఎస్టీపీలు ఏర్పాటు చేశాం. బీఆర్ఎస్ హయాంలో కట్టిన ఎస్టీపీలతోనే మురుగునీరు శుద్ధి అవుతున్నది. ఎల్బీనగర్‌లో భారతదేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని నిర్మించాం. మూసీపై 14 బ్రిడ్జిలు కట్టడానికి ప్రణాళిక రచించాం. మొత్తం రూ.20 వేల కోట్లతో మూసీ అభివృద్ధికి ప్రణాళిక రచించాం. ఇప్పుడు రేవంత్ లక్షన్నర కోట్లతో మూసీ సుందరీకరణ అంటున్నారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు మూసీ మాటున మూటలు వెనకేస్తున్నారు. కేసీఆర్ ఎప్పుడో మూసీ పునరుజ్జీవనం పనులు మొదలుపెట్టారు. ఇప్పుడు మీరు వచ్చి కొత్తగా చేయాల్సింది ఏమీ లేదు. రుణమాఫీకి, రైతుబంధుకు ప్రభుత్వం వద్ద పైసలు లేవు. ఏ పథకం అమలు చేయాలన్నా పైసలు లేవని మంత్రులు అంటున్నారు. మూసీ పునరుజ్జీవనానికి మాత్రమే ప్రభుత్వం వద్ద పైసలు ఉన్నాయి. మూసీ పునరుజ్జీవనానికి రూ.లక్షన్నర కోట్లు ఖర్చవుతాయని సీఎం రేవంత్ చెప్పారు. మూసీ పునరుజ్జీవం ఎవరికోసం చేస్తున్నారు. స్థిరాస్తి వ్యాపారానికి కాదా?. మూసీ పేరు చెప్పి కాంగ్రెస్ దోచుకుంటుంది. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదు.. లూటిఫికేషన్‌కే వ్యతిరేకం. పేదలకు బీఆర్ఎస్ ఎప్పుడూ అండగా ఉంటుంది. ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు పోరాడుతాం. ప్రజా సమస్యల పరిష్కారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ముందుంటారని' కేటీఆర్ చెప్పారు.

## జగన్ ఎప్పుడూ అలా చేయలేదు



మొదటి పేజి తరువాయి

కానీ మనిషి పోయిన ఏళ్ల తరువాత వెళ్లి పరామర్శ చేసి వస్తే ఏమనాలి. అసలు ఎవరు ఎవరిని పరామర్శిస్తున్నారన్న కన్ఫ్యూజన్ ఏర్పడేలా జగన్ ఓదార్పు యాత్ర సాగింది. ఎన్నికలలో మైలేజ్ కోసమే అన్నట్లుగా ఆయన అప్పట్లో చేపట్టిన ఓదార్పు యాత్రలు ఫలితాన్ని ఇవ్వలేదు. 2014 ఎన్నికలలో ఆయన పరాజయం పాలయ్యారు. అది వేరే సంగతి. ఇప్పుడు జగన్ మళ్లీ ఓదార్పు లేదా పరామర్శ యాత్రలు చేస్తున్నారు. 2024 ఎన్నికలలో వైసీపీ ఘోరంగా పరాజయం పాలైంది. కనీసం విపక్ష హోదా కూడా ఆ పార్టీకి దక్కలేదు. ఇప్పుడు అధికారం లేకపోవడంతో జగన్ మళ్లీ ఓదార్పు యాత్రలపై దృష్టి పెట్టినట్లు కనిపిస్తోంది. ఎక్కడ ఎవరు ఏ కారణంతో చనిపోయినా జగన్ వెంటనే అక్కడ వాలిపోతున్నారు. నెత్తిన చేతులు పెట్టి, అలింగనం చేసుకుని మృతుల కుటుంబీకులను ఓదారుస్తున్నారు. పనిలో పనిగా అధికార తెలుగుదేశం కూటమి ప్రభుత్వంపై విమర్శలూ గుప్పించేస్తున్నారు. అలాగే గతానికి భిన్నంగా తన ఓదార్పు సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం ప్రకటిస్తున్నారు. అయితే ఆయన ప్రకటన అయితే చేస్తున్నారు కానీ.. ఆ సాయం తక్షణం అందించడం లేదు. సాధారణంగా ఎవరైనా ఓదార్పు, పరామర్శకు వచ్చిన సమయంలో బాధిత కుటుంబానికి చేయదలచుకున్న సాయం చేసి వస్తారు. అయితే జగన్ రూటే సెపరేటు.. ఆయన ఘనంగా ప్రకటన అయితే చేస్తారు.. అయితే ఆ ఆర్థిక సాయం ఎప్పుడు అందుతుంది అన్న ప్రశ్నకు మాత్రం సమాధానం ఉండదు. ఎనన్నికలలో పరాజయం తరువాత తాడేపల్లి ప్యాలెస్ ను వదిలి ఎక్కువగా బెంగళూరులోనే మకాం ఉంటున్న జగన్ మోహన్ రెడ్డి ఏపీకి ఓదార్పుపర్యటనలకు మాత్రమే వస్తున్నారు. ఇటీవల గుంటూరులో మరణించిన మహిళ కుటుంబాన్ని పరామర్శించారు. ఆ సందర్భంగా ఆ కుటుంబానికి పది లక్షల రూపాయల మాటసాయం ప్రకటించారు. అందుకు సంబంధించిన చెక్కు మాత్రం అందించలేదు. అలాగే అ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి సర్కార్ అధికార పగ్గాలు చేపట్టిన తరువాత ఏపీలో 77 మంది అత్యాచారానికి గురయ్యారనీ, వారందరికీ పది లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాననీ కూడా ప్రకటించేశారు. అయితే ఆ ఆర్థిక సాయం ఎప్పుడు ఎక్కడ ఎలా ఇస్తారో మాత్రం చెప్పలేదు. విజయనగరం జిల్లాలో డయేరియా కారణంగా మరణించిన వారి కుటుంబాలకు రెండు లక్షల రూపాయల సాయం ప్రకటించేశారు. అంతకు ముందు విజయవాడ వరద బాధితుల కోసం కోటి రూపాయలు ప్రకటించారు. ఇలా ఆయన సాయం ప్రకటనలకే పరిమితమైంది కానీ బాధితులకు అందిన దాఖలాలు కనిపించడం లేదు. నిజానికి ఇచ్చే ఉద్దేశం ఉంటే ప్రకటనతో పాటే సాయం కూడా అందజేయాలి. కానీ జగన్ ఎప్పుడూ అలా చేయలేదు. ఆయన ఓదార్పు పరామర్శ అంతా ఉత్తుత్తి సాయం ప్రకటనలు.. ఊకదంపుడు ప్రసంగాలతోనే సరిపోతుంది.

## ఒకేసారి రెండు నగరాల మధ్య రెండు విమానాలు ప్రారంభించడం ఇదే తొలిసారి

అమరావతి: కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు విశాఖ పర్యటనకు వచ్చారు. విశాఖ విమానాశ్రయంలో ఆయన రెండు కొత్త విమాన సర్వీసులు ప్రారంభించారు. ఈ రెండు విమాన సర్వీసుల్లో ఒకటి ఎయిరిండియా కాగా, మరొకటి ఇండిగో. ఈ రెండు విమానాలు విశాఖ-విజయవాడ మధ్య తిరగనున్నాయి. దీనిపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ, విశాఖ-విజయవాడ మధ్య ఫ్లయిట్ కనెక్టివిటీ పెంచాలని చాలా విజ్ఞప్తులు వచ్చాయని అన్నారు. ప్రజల కోరిక మేరకు రెండు నగరాల మధ్య రెండు విమాన సర్వీసులను ప్రారంభించామని తెలిపారు. ఒకేసారి రెండు నగరాల మధ్య రెండు విమానాలు ప్రారంభించడం ఇదే తొలిసారి అని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఆయా రూట్లలో ఎక్కువ సీట్లు అందుబాటులోకి వస్తే టికెట్ ధరలు తగ్గుతాయని వివరించారు. విశాఖ-విజయవాడ మధ్య విమాన టికెట్ బహుశా రూ.3 వేలు ఉండొచ్చని పేర్కొన్నారు. విశాఖ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఈ క్రమంలో విశాఖ-గోవా మధ్య కూడా విమాన సర్వీసులు తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని, భవిష్యత్తులో విశాఖ నుంచి అత్యధిక కనెక్టివిటీలు వచ్చేలా కృషి చేస్తానని చెప్పారు. భోగాపురంలో అంతర్జాతీయ ప్రమాణాలతో విమానాశ్రయం రూపుదిద్దుకుంటోందని తెలిపారు. ఎయిర్ సర్వీస్ యూనివర్సిటీని భోగాపురంలో నెలకొల్పాలని నిర్ణయించామని వెల్లడించారు. ఎయిర్ కార్గోపైనా ప్రత్యేక దృష్టి పెట్టామని, ఆ దిశగా ఇప్పటికే కొన్ని సమావేశాలు జరిగాయని అన్నారు. త్వరలో విశాఖ నుంచి అంతర్జాతీయ ఎయిర్ కార్గో సేవలు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఏపీలో విమానయాన అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వివరించారు.



### నూతన విమాన సర్వీసుల టైమింగ్స్

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్... ఉదయం 9.35 గంటలకు విశాఖపట్నంలో ప్రారంభమై, 10.35 గంటలకు విజయవాడ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రాత్రి 7.55 గంటలకు బయలుదేరి, 9 గంటలకు విశాఖ చేరుతుంది. అలాగే ఇండిగో సర్వీసు రోజూ రాత్రి 7.15 గంటలకు విజయవాడలో బయలుదేరి 8.20 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 8.45 గంటలకు విశాఖలో బయలుదేరి, 9.50 గంటలకు విజయవాడ చేరుకుంటుంది.

## పెండింగ్ బిల్లులు , 4 డిఏ లను వెంటనే చెల్లించాలి

### తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ డిమాండ్



దుబ్బాక ఆర్.సి (గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణలో భాగంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కేంద్రాల వద్ద ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు డిఏలు, ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యాచరణలో భాగంగా చేగుంట మండల తాసిల్దార్ గారికి వినతి పత్రం సమర్పణ చేయనైనది. అలాగే పిఆర్సి కమిటీ రిపోర్ట్ తెప్పించుకుని అమలు చేయాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన సిపిఎస్ ను రద్దు చేయాలని, 317 జీవో వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులకు, స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాలకు కేటాయించాలని, జిపిఆర్, సరెండర్, మెడికల్, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల పెన్షన్ బిల్లులు, ఈ కుబేర్ లో ఉన్న అన్ని పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులందరికీ మినిమం పే అమలు చేయాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగేళ్లపల్లి కృష్ణమూర్తి,తపస్ జిల్లా బాధ్యులు దేశపతి కృష్ణమూర్తి, ప్రభాకర్,సుమతి, యాదగిరి, సిద్ధి రాములు,రాజేశ్వర్,రఘుపతి, మండల బాధ్యులు,సరస్వతి,వసంత, శారద, ఉమామహేశ్వరి, ఉమాదేవి, విజయలత, రమ, రమాదేవి,వసంత, రజనీదాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

### - మెదక్ జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి చల్లా చల్లా లక్ష్మణ్



దుబ్బాక ఆర్.సి(గౌతమ్ న్యూస్): తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించిన తపస్ నాయకులు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని, పి ఆర్ సి ని వెంటనే ప్రకటిస్తామని, జీ ఓ 317 బాధితులకు న్యాయం చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీహరి, మహేష్ జిల్లా బాధ్యులు అల్లం ఆంజనేయులువై. మాధవి ,ప్రమోద్, నరేందర్, ఉమాకాంత్, శ్రీనివాస్,మంగరాణి,రాజేష్, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తికి హరీష్ రావు రాక!!

### నేడే రైతాంగ ప్రజా నిరసన సదస్సు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ఇందుకు నిరసిస్తూ ఈనెల 29న వనపర్తి జిల్లా కేంద్రంలోని మరికుంట గ్రామంలో పెద్ద ఎత్తున రైతాంగ ప్రజా నిరసన సదస్సు కార్యక్రమానికి టీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర సమితి మాజీ మంత్రి సీనియర్ నాయకుడు తన్నీరు హరీష్ రావు, టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు మాజీ ఎమ్మెల్యేలు అధిక సంఖ్యలో రైతులు ప్రజలు హాజరవుతున్నారు, రైతులకు ఇవ్వవలసిన రైతు భరోసా పథకం నిధులు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వలేక మొండి చేయి చూపిందని రైతాంగం వ్యవసాయ పెట్టుబడుల కోసం అప్పుల పాలై అధిక వడ్డీలకు అప్పు తెచ్చుకొని అప్పుడు తీర్చలేక పోతున్నారని, రైతు భరోసా పథకం తో పాటు రెండు లక్షల రూపాయల పంట రుణమాఫీ కూడా ప్రభుత్వం మాఫీ చేయకపోవడం వల్ల టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో రైతాంగ నిరసన సదస్సుల పేరుతో ప్రతిపక్ష పార్టీ టిఆర్ఎస్ ప్రజలకు బయలుదేరింది, ఇందులో భాగంగానే వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో దాదాపు 15 వేల మంది రైతులు ప్రజలు మహిళలు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారని టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తెలిపారు, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఇందుకోసం ప్రతి ఒక్కరు సభకు తరలిరావాలని టిఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది,

## ఘనంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావ దినోత్సవం జరపాలి



పోలవరం (గౌతమ్ న్యూస్): డిసెంబర్ 26 తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని పోలవరం నియోజకవర్గం కార్యదర్శి కారం ధారయ గారు పిలుపునిచ్చారు ఈ మేరకు సోమవారం నాడు కండ్రిగూడెం గ్రామంలో శాఖ సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి యూకే చంద్రయ్య గారు అధ్యక్షత ఊహించడం జరిగింది ఈ సందర్భంగా



ధారయ గారు మాట్లాడుతూ దేశంలో పేదలకండగా నిలిచిన జెండా ఏదైనా ఉంది అంటే అది ఒక ఎర్రజెండ అని అనేక సమస్యలపై సుదీర్ఘ పోరాటం చేసిన చరిత్ర సిపిఐకుందని పోడు భూముల పోరాటంలో ప్రధాన భూమిక పోషించిందని మతతత్వ పార్టీలు రాజ్యమేలుతున్న ఈ సమయంలో మరింత పటిష్టంగా మన పార్టీ ముందుకు వెళ్లడానికి మన వంతు మనం సహకరించాలని ఉద్యమాల్లో పాల్గొవాలని పార్టీ పటిష్టతకు ప్రతి సభ్యులు పనిచేయాల్సిన అవసరం ఉందని తెలియపరిచారు ఈ సందర్భంలో చొ డెం దుర్గ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు చేయవలసిన బాధ్యత ఎర్రజెండా మీద ఉందని దీనికి మనందరం సన్నద్ధం అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బుట్టాయిగూడెం మండల నాయకులు బేతికిషోర్ తెల్లం మునేశ్వరరావు గిరిజన సమైక్య సంఘ సభ్యులు నాగేశ్వరరావు గారు 60 మంది శాఖ సభ్యులు పాల్గొనడం జరిగింది

## నెల రోజుల్లో అందరికీ రుణమాఫీ చేస్తాం!!

### పదేళ్ల కాలంలో లక్ష రుణమాఫీ చేయని టిఆర్ఎస

### టిఆర్ఎస్ మాటలు నమ్మే పరిస్థితిలో రైతులు లేరు,

### వనపర్తి లో టిఆర్ఎస్ నిరసన సదస్సు ఒక బూటకం!!

### అభివృద్ధి పై చర్చకు సిద్ధం!

### వనపర్తి ఎమ్మెల్యే మేఘ రెడ్డి సవాల్!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేయలేని టిఆర్ఎస్ నాయకులు కొందరు నేడు రైతుల పక్షాన మొసలి



కన్నీరు కారుస్తూ నిరసనలు చేపట్టడం ఆస్యాస్పదమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వ్యాఖ్యానించారు వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ లో గల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారుఅభివృద్ధి అంటూ 7

# అన్నదాతలకు అధైర్యం వద్దు!!



లక్షల 12 వేల కోట్ల అప్పు చేసి జేబులు నింపుకున్నారని. టిఆర్ఎస్ పార్టీ చేసిన అప్పుకు కాంగ్రెస్ ప్రభుత్వం నెలకు 5600 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు,జిల్లాల అభివృద్ధి ప్రాతిపతగిన అన్ని జిల్లాలలోనూ అభివృద్ధి జరిగిందని అదేవిధంగా వనపర్తి జిల్లాలోనూ ప్రభుత్వ కార్యాలయాలు కళాశాలలో నెలకొల్పబడ్డాయని అంతమాత్రాన అభివృద్ధి మేమే చేశాం అనడం నిద్దురమని ఎమ్మెల్యే విమర్శించారు,బికాంగ్రెస్ పార్టీ హయాంలోనే నిర్మింపబడిన రిజర్వాయర్లు ప్రధాన కాలువలకు చిన్నచిన్న బొక్కలు పెట్టి తామే అభివృద్ధి చేశామనడం గమనార్హం అన్నారు, పాలమూరు ఎత్తిపోతల నుంచి వనపర్తి నియోజకవర్గానికి ఒక్క ఎకరానికైనా నీరు అందుతుందా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు, పెబ్బేరు సంతస్థలంలో మీరు అవకాతవకలు చేయకుంటే అదే వేణుగోపాల స్వామి ఆలయంలోకి తడిబట్టలతో రావాలని అందుకు నేను సిద్ధమని ఎమ్మెల్యే సవాలు విసిరారు, అదేవిధంగా వనపర్తి బస్టాండ్ సమీపంలోని రాజా గారి స్థలంలోనూ కూడా ఎలాంటి అవినీతికి పాల్పడకుంటే వెంకటేశ్వర స్వామి టెంపుల్ దగ్గరికి రావాలని ఆయన మరో మారు సవాల్ చేశారు, మీరు చేసిన అభివృద్ధి మాటున అవినీతిపై ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధంగా ఉన్నానని ఆయన సూటిగా విసిరారు కృష్ణానది కబ్జపై జోగులాంబ ఆలయానికి వస్తానని ధైర్యముంటే అమ్మవారి ఆలయంలో చర్చకు రావాలన్నారు,వ్యవసాయ శాఖ మంత్రి హోదాలో వనపర్తికి లనియోజకవర్గంలో వ్యవసాయ అభివృద్ధి కోసం మీరు ఒరగబెట్టింది ఏంటో చెప్పాలి అన్నారు, ప్రభుత్వ రాయితీలు పొందేందుకు పనివాళ్లను కూడా వదిలిపెట్టని నైజం మీదని ఘాటుగా విమర్శించారు భూ కబ్జాదారుడికి రుణమాఫీ టిఆర్ఎస్ నాయకులకి రైతు శ్రేయస్సు గురించి మాట్లాడి నైతిక హక్కు లేదని ఎమ్మెల్యే విమర్శించారు,పదేళ్ల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేని ప్రభుత్వం టిఆర్ఎస్ అని ఆయన అన్నారు,జర్నలిస్టుల ఇండ్ల పట్టాల విషయంలో పూర్తిస్థాయిలో జర్నలిస్టులను మోసం చేసిన పచ్చి మోకారి నీవు అని ఎమ్మెల్యే ఘాటుగా విమర్శించారు,జర్నలిస్టు మిత్రులు ఎవరు అధైర్యపడ్డ వద్దని అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి పత్రిక నగర్ పేరా ప్రతి ఒక్క జర్నలిస్టుకు పక్కా ఇల్లు నిర్మించే బాధ్యత తను తీసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు,ఇదే తరహాలో కుల సంఘాలకు సైతం భవన నిర్మాణాలు చేపడతామంటూ ప్రగల్ బాలు పలికారి తప్ప పైసా నిధులు కూడా ఇవ్వలేదని ఆయన తీవ్రంగా విమర్శించారు,అన్ని మార్కెట్ యార్డులపై అప్పులు తీసుకువచ్చి మార్కెట్ యార్డులను అభివృద్ధి చేశారని చెప్పడం సిగ్గుచేటని ఎమ్మెల్యే విమర్శించారు,రోడ్ల విస్తరణలో ఇష్టానుసారంగా వ్యవహరించి నిధులు లేకుండానే నిర్మాణాలు చేపట్టామని నిస్సిగ్గుగా మాట్లాడడంహాస్యాస్పదమన్నారు ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే 18 వేల ఒక వంద మంది రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని ఎమ్మెల్యే పేర్కొన్నారు,త్వరలోనే రైతు భరోసా సైతం రైతుల అకౌంట్లో జమవుతుందని ఎవరు ఎలాంటి ఇబ్బందులకు గురికాకూడదని ఎమ్మెల్యే అన్నదాతలకు భరోసా కల్పించారు ,ఈ పత్రిక సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# ఎంఐఎం పట్టణం కమిటీ అధ్యక్షుడిగా అబ్దుల్ రఫీ ఎన్నిక

### ఎన్నికల పరిశీలకులుగా హాజరైన సమద్ బిన్ అబ్దాత్..గులాం అహ్మద్ హుస్సేన్

### ప్రజాసేవ చేసేవారికి ఎంఐఎం లో తగిన గుర్తింపు ఉంటుంది

ఎంఐఎం రాష్ట్ర సభ్యత్వ నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్

కోరుట్ల,(గౌతమ్ న్యూస్): ఎంఐఎం పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ అబ్దుల్ రఫీ ఆదివారం ఎన్నికయ్యారు. మైనారిటీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పట్టణ కమిటీ ఎన్నిక కార్యక్రమంలో మొదటగా కోరుట్ల పట్టణానికి సంబంధించి 10 వార్డుల్లో వార్డు కమిటీ అధ్యక్షులను, కమిటీ సభ్యులను ఎన్నికల జరిగింది. అనంతరం వార్డు అధ్యక్షుల ఏకాభిప్రాయంతో పట్టణ అధ్యక్షుడిగా మహమ్మద్ అబ్దుల్ రఫీ ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు ఎంఐఎం పార్టీ రాష్ట్ర సభ్యత నమోదు ఇంచార్జ్ సమద్ బిన్ అబ్దాత్, ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా ఎంఐఎం ఇన్చార్జ్ సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ లు ప్రకటించారు.ఈసందర్భంగా ఎన్నికల పరిశీలకులు సమద్ బిన్ అబ్దాత్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం కోరుట్ల ఎంఐఎం పట్టణ కమిటీ ని రద్దు చేయడం జరిగిందని రద్దు చేశాక, ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం తో పాటు, ఎంఐఎం పార్టీ తాత్కాలిక అడ్ హాక్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కోరుట్ల పట్టణానికి సంబంధించి 10 వార్డుల్లో



సభ్యత్వ నమోదు పూర్తి చేసి అట్టి సభ్యత నమోదుకు సంబంధించిన ప్రతి అంశాన్ని తమ అధినేత అసదుద్దీన్ ఓవైసీ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు. అనంతరం తమ అధినేత ఆదేశాల మేరకు ఆదివారం వార్డు కమిటీ అధ్యక్షులు ఎన్నికతో పాటు పట్టణ కమిటీ అధ్యక్షుడి ఎన్నికను యావత్తు కార్యకర్తల సమక్షంలో ఎన్నుకోవడం జరిగిందని వెల్లడించారు. ఎన్నికైనటువంటి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మున్సిపల్ కౌన్సిల్లో అత్యధికంగా కౌన్సిలర్ సీట్లు గెలవాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతం కోసం నూతన కమిటీ అందర్నీ కలుపుకొని పనిచేయాలని, పార్టీని సంస్థగతంగా ప్రజల్లో నిర్మాణం చేయాలని నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అలుపెరుగకుండా కృషి చేయాలని సూచించారు. ఎంఐఎం పార్టీ యొక్క గుర్తింపు ప్రజాసేవతోనే వస్తుందన్నారు. ప్రజా సేవ కోసం పరితపించే నాయకులకు ఎంఐఎం పార్టీ తప్పకుండా తగిన గుర్తింపు ఇస్తుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో...ఎంఐఎం నాయకులు అబ్దుల్ వాజిద్, రౌఫ్ రెహమాన్, అబ్దుల్ కలీం, మహమ్మద్ ముజాహిద్, మహమ్మద్ అబ్దుల్లా, మొహమ్మద్ ఇమ్రోజ్, మహ్మద్ ముస్తాక్, కె సురేష్, అబ్దుల్ రహీం, హాఫిజ్ ఖురేషి, ఫయాజ్, సమీర్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం !!

### వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ వెల్లడి!!

### వనపర్తి లో సైకిల్ ర్యాలీ నిర్వహించిన పోలీసులు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రలో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు,జిల్లా పోలీసు కార్యలయం నుండి ప్రారంభమై బస్టాండ్ నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు ఉత్సాహంగా సాగిన సైకిల్ ర్యాలీ నిర్వహించారు,పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆద్వర్యంలో వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు



సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది,ఇట్టి సైకిల్ ర్యాలీని జిల్లా ఎస్పీ జండా ఊపి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో జిల్లాలోనియువకులు,విద్యార్థులు,వాకర్స్ పోలీస్ అధికారులు,పోలీస్ సిబ్బంది, అందరూ దాదాపుగా 200 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లాఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ. ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ సైనికుల్లగా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని, ప్రజా క్షేమం కోసం పని చేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని,అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకం అవుతూ వారి మన్నలను పొందేలా విధులు నిర్వహిస్తున్నామని,పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. రక్తం గడ్డ కట్టే చలిలో దురాక్రమణలను అడ్డుకొని దేశం కోసంతమ ప్రాణాలనర్పించిన పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మరువకూడదని అన్నారు. దేశ అంతర్గత భద్రతలో భాగంగా విధులు నిర్వర్తిస్తూ ప్రతి ఏడాది ఉగ్రవాదుల చేతుల్లో,సంఘ విద్రోహక శక్తుల చేతుల్లో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు.వారందరిని స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి 31 వరకు ఈ సంస్మరణ వారోత్సవాల కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలిపారు, విధి నిర్వహణతోపాటు పోలీసు అధికారులు సిబ్బంది తమ దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి అదనపు ఎస్పి




శ్రీ రాందాస్ తేజవాత్, ఏ ఆర్ డి.ఎస్.పి, వీరారెడ్డి, వనపర్తి డి.ఎస్.పి, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణ, కొత్తకోట సిఐ, రాంబాబు,ఆత్మకూరు సిఐ, శివకుమార్, వనపర్తి టౌన్ ఎస్ఐ హరి ప్రసాద్ సిసిఎస్ ఎస్సై జయన్న , మదనాపురం ఎస్ఐ శేఖర్ రెడ్డి, పాన్ గల్ ఎస్సై శ్రీనివాస్ యాదవ్ , కొత్తకోట ఎస్సై మంజునాథ్ రెడ్డి,జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

మంగళవారం - 29 - అక్టోబర్ - 2024

# వనపర్తి లో బిజెపి సభ్యత్వానికి స్పందన!!

### బిజెపి రాష్ట్ర నాయకులు మున్నూరు రవీందర్!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోజిల్లా సోమవారం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వనపర్తి పట్టణంలో ఆర్టీసీ బస్సు డిపో, పెట్రోల్ బంక్, షాపింగ్ మాల్స్ తదితర ఏరియాలలో సభ్యత్వ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా



అధ్యక్షులు దుప్పల్లి నారాయణ తోపాటు సభ్యత్వ అసెంబ్లీ కన్వీనర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ మాజీ జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు బచ్చు రాము రాజశేఖర్, సూగూరు రాము, అరవింద్, రాయన్నసాగరు, లక్ష్మినారాయన, శివ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ గత రెండు మూడు నెలల నుంచి దేశవ్యాప్తంగా ప్రారంభమైన బీజేపీ సభ్యత్వం తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లాల్లో ముమ్మరంగా చేపట్టడమే గాక రాష్ట్రంలోనే సభ్యత్వంలో వనపర్తి మొదటి స్థానంలో నిలిచే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులవుతూ బిజెపిలో చేరుతున్నారని ఆయన అన్నారు, ఈ దేశాన్ని పరిపాలించే సత్తా కేవలం బిజెపి పార్టీకే ఉందని అందుకే ప్రజలు మూడోసారి అధికారం ఇచ్చారని ఆయన అన్నారు, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి పార్టీ మరింత బలోపేతం చేసి 2028 ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి తీసుకురావడం లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేస్తున్నారని ఆయన అన్నారు, కార్యక్రమానికి మహిళలు యువకులు, రైతులు అధిక సంఖ్యలో పార్టీలో చేరుతున్నారని మున్నూరు రవీందర్ అన్నారు,

## బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ఉదయ్ కుమార్ సేవలు మరువలేనివి



గార్ల (గౌతమ్ న్యూస్): ముల్కనూరు బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మలినేని ఉదయ్ కుమార్ ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని ఖమ్మం నార్త్ ఇన్స్పెక్టర్ వై కోటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధి దుబ్బ గూడెంలో మలినేని ఉదయ్ కుమార్(65) పదవి విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మల్లికార్జున్ ఎం ఓ ఖమ్మం నార్త్, గార్ల పోస్ట్ మాస్టర్ అవినాష్ లతో పాటుగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోస్టల్ శాఖ నియమ నిబంధనలు అనుసరించి క్రమశిక్షణగా క్షేత్రస్థాయి ప్రజల వరకు పోస్టల్ శాఖ సేవలను ఉదయ్ కుమార్ విస్తృతపరచాలని అభినందించారు. ఒకపక్క బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో ఇన్స్పెక్షన్ జరుగుతున్నా, మరోపక్క లబ్ధిదారులకు పెన్షన్లను ఓర్పుతో అర్ధ రూపాయి బ్యాలెన్స్ లేకుండా అందజేసేవారన్నారు. మండల పరిధిలో ప్రత్యేకంగా ముల్కనూర్ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లో ప్రభుత్వ నియమ నిబంధనను అనుసరించి నాలుగు దశాబ్దాలకు పైగా పనులు చేస్తూ, ప్రజలకు తక్షణమే పోస్టల్ శాఖ ద్వారా వచ్చినవి పంపిణీ చేస్తూ ప్రత్యేకంగా ఉదయ్ కుమార్ తమ స్థానాన్ని మండల స్థాయిలో మొదటి స్థానాన్ని నిలబెట్టేవారు అని ఆయన సేవలను కొనియాడారు. తొలుత పదవీ విరమణ గ్రహీత బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ మలినేని ఉదయ్ కుమార్, ఆయన సతీమణి మననేని రాజ్యలక్ష్మి లకు పోస్టల్ శాఖ ద్వారా మంజూరైన గ్రాడ్యుటీ చెక్కును విచ్చేసిన అతిథుల చేతుల మీదుగా అందజేసి, తదుపరి పూలమాలవేసి శాలువాతో ఆ దంపతులను ఘనంగా సన్మానించారు. టిట్వర్ కందునూరి ఈశ్వర్ లింగం, పోస్టల్ శాఖ సిబ్బంది జమీల, బావు సింగ్, ప్రవీణ్ సురేష్ నవీన్ చారి వెంకటేశ్వరరావు వేణు చంద్రశేఖర్ పాష తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ



గార్ల (గౌతమ్ న్యూస్): రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అభివృద్ధి ధ్యేయంగా కొనసాగుతున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండా వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు డాక్టర్ హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావూరి వెంకటరామయ్య, ఎస్ వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ మంగళోత్ వెంకట్ లాల్, తాళ్లపల్లి కృష్ణ గౌడ్ లతో పాటుగా ఆయన బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. తొలుత కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట పొంగులేటి పుట్టినరోజును పురస్కరించుకొని కేకును కట్ చేసి బాణాసంచా కాల్చి శ్రేణులకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఝాన్సీ లక్ష్మి అవార్డు గ్రహీత శంషాద్ బేగం బానోత్ హాతిరాం నాయక్ సొసైటీ డైరెక్టర్ ఆడెపు వెంకటేశ్వర్లు బి.రవినాయక్ రావూరి మోహన్ రెడ్డి దీకొండ రాము షేక్ యాకుబ్ పాషా ఏ శ్రీనివాస్ భాస్కర్ సర్వీస్ పి వెంకటేష్ భానోత్ శారద కళావతి నవీన్ రైల్వే స్టాండ్ వీరస్వామి అబ్దుల్ రమేష్ బాలరాజు రుత్విక్ అఖిల్ రాము అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 105 వ ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

### సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవ (అక్టోబర్ 31 1920) వేడుకలను సింగరేణిలోని అన్ని గనులలో డిపార్ట్మెంట్ లలో ఘనంగా నిర్వహించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్కర్స్ యూనియన్ అధినాయకత్వం వేడుకలను జరపాలని తీర్మానం చేసిందని అందులో భాగంగా ఈ నెల 31న దీపావళి పండుగ సెలవు దినం కావడంతో ఈ కార్యక్రమాన్ని 30 అక్టోబర్ నాడు అన్ని గనులలో డిపార్ట్మెంట్ లలో కార్మికులనందరిని పొగుచేసి ఏఐటీయూసీ జండాను ఎగురవేసి స్వీట్లు పంచి కార్యక్రమాన్ని విజయవంతం చేయ వలసిందిగా విజ్ఞప్తి చేసిన వంగ వెంకట్.

# శంషాబాద్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కె.వై.ప్రణయ్

### ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు



శంషాబాద్ అక్టోబర్ 28(గౌతమ్ న్యూస్): శంషాబాద్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కె.వై.ప్రణయ్ అన్నారు ఎస్ఎఫ్ఐ శంషాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజున విద్యార్థులతో కలిసి శంషాబాద్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం విద్య రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్వో గారికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా కె వై ప్రణయ్ మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థుల కు గత 6 సంవత్సరాల నుండి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వారి యొక్క ప్రభుత్వం ఎందుకు విద్య రంగా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవన్నారు అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్నటువంటి భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందుల ను ఎదుర్కొంటున్నారన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ను అలాగే స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి అని అన్నారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హర్ష, సతీష్, సాయి, స్పందన, సోనాలి,ప్రవళిక, తరుణ్, మహేష్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి అండగా నిలబడదాం

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ హాలు నందు కొత్తగూడెం సబ్ డివిజన్ పోలీసులు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక్తదానం చేయడానికి పోలీసు అధికారులు మరియు సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ మెగా రక్తదాన శిబిరం ద్వారా 130 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగింది.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.అనంతరం ఎస్పీ గారు మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు.పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు జిల్లా ప్రజలు,యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు.రక్తదానం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలకు గురై తీవ్ర రక్తస్రావంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి,గర్భిణీ స్త్రీలకు,తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలను నిలబెట్టడంలో మన వంతు బాధ్యత నిర్వహించొచ్చని అన్నారు.కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే రక్తదానం చేసిన పోలీసు అధికారులు సిబ్బంది మరియు స్థానికులకు పండ్లను,బిస్కెట్ ప్యాకెట్లను లపంచారు.ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ గారితో పాటు సిఐలు,ఎస్ఐలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,కొత్తగూడెం 3టౌన్ సీఐ శివప్రసాద్,జూలూరుపాడు సీఐ ఇంద్రాసేనారెడ్డి,ఆర్ఐలు సుధాకర్, నరసింహారావు,కృష్ణారావు మరియు ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి: ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ



ఏటూర్ నాగారం (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఈరోజు సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు గౌరవ ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (22) దరఖాస్తులనుచిత్రా మిశ్రా ఐటీడీఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది.1 గంగారం గ్రామం తాడ్వాయి మండలం



ములుగు జిల్లా కి చెందినా గడ్డం రాదిక తండ్రి గడ్డం సారయ్య ఏ ఎన్ ఎమ్ కోర్సు పూర్తి చేసి యున్నాను నాకు ఆశ్రమ పాటశాల లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.2. ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా బద్దుల సమ్మక్క భర్త ముత్తయ్య నాకు ఏదైనా ఉపాది కల్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 3.కొల్లాపూర్ గ్రామం గూడూరు మండలం మహబూబాబాద్ జిల్లా కి చెందిన ఈసం లలిత మరియు పేనుక రాధిక సమ్మక్క %-% సారలమ్మ గిరిజన ఆదివాసి టైలర్స్ సంఘం కొల్లపురం మహబూబాబాద్ జిల్లాలలోని ఆశ్రమ పాటశాల (బాలుర-బాలికల) యునిఫర్మ్ కుట్టిన దాడ్ముల కొరకై గూర్చి దరకాస్తు చేసినారు. 4 దోమెడ గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా బి.నవ్య ఆర్ ఓ ఎఫ్ ఆర్ ఏటూర్ నాగారం గిరిజన దర్భార్ దరకాస్తు చేసినారు మీరు గ్రివెన్ దే లో దోమెడ గ్రమమ లో 15 మంది గురించి రేసుర్వేయ్ కొరకు దరకాస్తు చేసినారు దీనిని రీ సర్వేయ్ చేసి రిపోర్ట్ సమర్పించానైనదని దరకాస్తు చేసినారు 5 లింగాల గ్రామం తాడ్వాయి మండలం ములుగు జిల్లా కి చెందిన పి.హేమలత మరియు ఇతరులు (09) పంట పొలాలకు సాగు నీటి ఎద్దటి నివారు కొరకు బోర్స్ మరియు విద్యుత్ సరఫరా మరియు విద్యుత్ పోల్స్, తీగ ట్రాన్స్ఫార్మర్ కొరకు దరకాస్తు చేసినారు. 6.ముళ్ళకట్ట గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా చీల మౌనిక తండ్రి వెంకటయ్య నేను బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ పిజికల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ నందు 2019 లో ప్రతి చేశాను నాకు సీఆర్టీ గా ఉద్యోగం ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు.7. బాలాజీ నగర్ గ్రామం గోవిందరావు పేట మండలం ములుగు జిల్లా కి చెందిన అజ్మీర శాంత,నునావాత్ సమ్మక్క,లవుద్య శారద డబుల్ బెడ్ రూమ్ ఫైనల్ బిల్లు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 8.బాలాజీ నగర్ గ్రామం గోవిన్దరవ్పేట మండలం ములుగు జిల్లా కి చెందినా తేజావత్ తమని, అజ్మీర సురేష్, భుక్య సుజాత, లకావత్ నరసింహ, నాయక,బుక్య అనకా, అజ్మీర,రజిత గూర్చి దరకాస్తు చేసినారు. 9. ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా ఎస్,కే ఖాదర్ పాషా తమ ఆధీనం లో ని ట్రైబల్ వేల్ఫేరు ఇంజనీరింగ్ ఈఈ ఆఫీసులో పని చేస్తూ చనిపోయినందున నా తండ్రి ఎస్కె సుహాన్,ఆస్థానం లో నన్ను అనుమతి గూర్చి దరకాస్తు చేసినారు. 10 బుటారం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా సోయం మానస తండ్రి పేరు సమ్మయ్య నాకు తల లో బ్లేడ్ క్లాట్ అవడం తో 06-09-2024 హన్మకొండ లో శ్రీనివాస హాస్పటల్ లో తల ఆపరేషన్ జరిగింది ట్రైబల్ ఫండ్ కొరకు ఆర్థిక సహాయం చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 11. ఏటూర్ నాగారం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా ఈసం లక్ష్మి విద్యుత్ బిల్లు ఎక్కువగా వచుచున్న దాని గూర్చి దరకాస్తు చేసినారు. 12.కొండ పర్తి గ్రామం తాడ్వాయి మండలం ములుగు జిల్లా కి చెందినా ఈసం నీలమ్మ బర్త పేరు రామయ్య కోయ కులం కి చెందినా ఈసం నవీన్ (22) మోటార్ సైకిల్ నుండి క్రింద పది ముకం ఎడమ దవడ బొక్కలు విరిగినవి కావున గిరిజన సహాయం నిది ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. ఈ కార్యక్రమంలో . ఎం. రాజ్ కుమార్ స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎస్వో ఐ.టి.డి.ఏ. ఏటూర్ నాగారం .ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆర్.ఐ.టి.ఐ. ఏటూర్ నాగారం మరియు ఇతర సంబందిత అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

# కేపటీ లో విజయ దుందుభి మోగించిన శ్రీ చైతన్య విద్యార్థులు



మానుకోట జిల్లా ప్రతినిధి(గౌతమ్ న్యూస్): మానుకోట మున్సిపాలిటీలో స్థానిక కృష్ణ కాలనీలోని టెక్నో స్కూల్ విద్యార్థిని విద్యార్థులు సెప్టెంబర్ లో జరిగిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్టు లెవెల్ -1 లో 72 మంది విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో క్యాట్ లెవెన్ వన్ లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసా పత్రాలతో అభినందిస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి మధు మాట్లాడుతూ శ్రీ చైతన్య యాజమాన్యం ఎల్లప్పుడూ దూర దృష్టితో విద్యార్థుల యొక్క స్వప్రయోజనాలకు అనుగుణంగా తమ కరిక్యూలం ను తీర్చిదిద్ది జాతీయస్థాయిలో మరియు అంతర్జాతీయ స్థాయిలో ముందు ఉంచాలనే సంకల్పంతో తమ పాఠశాలలో ఉన్న సి బ్యాచ్ కరికులం విద్యార్థులకి నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ లో తగిన తర్ఫీదు అందించి మ్యాస్ అసెస్మెంట్ టెస్ట్ లో (ఎమ్ఏటీ)30మంది విద్యార్థులు, ఫిజిక్స్ అసెస్మెంట్ టెస్ట్ లో (పిఏటీ)16మంది విద్యార్థులు, కెమిస్ట్రీ అసెస్మెంట్ టెస్టులో (సిహెచ్ఏటీ)26 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని, ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ 72 మంది విద్యార్థినీ విద్యార్థులు వచ్చే జనవరిలో కేఏటీ లెవెల్ -2 పరీక్షకు హాజరవుతారని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు అందించే విధంగా శ్రీచైతన్య టెక్నో కర్కిలం ఉంటుందని తెలియజేశారు. అనంతరం ప్రతి ఒక్క విద్యార్థికి ప్రశంస పత్రాన్ని అందించి, అభినందించి ఆశీర్వదించారు. ఏ పోటీ పరీక్షలోనైనా ఎల్లప్పుడూ ముందుంటారని సగర్వంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ నరేష్, సి-ఇంచార్జ్ లక్ష్మీనారాయణ, ఒలింపియడించార్జ్ కళ్యాణి, ఏవో సుధాకర్, పిఈటి యాకన్న, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనికార్యక్రమం విజయవంతం చేశారు.

## ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను, ఫిర్యాదులను యంత్రాంగం దృష్టికి తీసుకురావడం జరిగిందని వాటిని త్వరితగతినపరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల తహసీల్దార్, ఎం పి డి ఓ లతో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 40 దరఖాస్తులను అదనపు కలెక్టర్లు రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి స్వీకరించి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఫిర్యాదులను ప్రాధాన్యతగా తీసుకొని పరిష్కరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతీ ఫిర్యాదును సమీక్షించడానికి ప్రత్యేకంగా ప్రతి కార్యాలయంలో అధికారికి బాధ్యత అప్పగించాలని సూచించారు. ప్రతి సోమవారం పిర్యాదుల దరఖాస్తులు పరిష్కారంపై పర్యవేక్షిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉండాలని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందజేసే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు వచ్చిన ఫిర్యాదులు వివిధ విభాగాలకు పంపించడం జరిగిందని, వాటిని పరిష్కరించడానికి నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమములో ఆర్ డి ఓ కె సత్యపాల్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.





## రెండవ సారి దంతాలపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా చిల్ల నిరంజన్






మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా దంతాలపల్లి మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవ ఎన్నుకున్నారు. దంతాలపల్లి మండలంలోని ప్రింట్ఎ, లక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సోమవారం టీజేఏ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ ముఖ్య అతిథి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జర్నలిస్టుల అందరి సమక్షంలో ప్రెస్ క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెండవ సారి ఏకగ్రీవంగా అధ్యక్షులుగా చిల్ల నిరంజన్ ని ఎనుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా ఊడుగుల ఐలేష్ యాదవ్, గౌరవ అధ్యక్షులుగా గుల్ల గట్టు దాసు, పంతం సురేందర్, ఉపాధ్యక్షులు అనపర్తి వీరన్న, కోశాధికారి మార్క వెంకన్న, సహాయ కార్యదర్శి పంతం విజయేందర్, కార్యదర్శి మిడతపల్లి సురేందర్, కార్యవర్గ సభ్యులు కొండ వెంకన్న, గౌరవ సలహాదారు భూపతి కాశయ్య,కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు చిల్ల నిరంజన్ మాట్లాడుతూ రిపోర్టర్లు అందరూ ఐక్యమత్యం తో ఉన్నప్పుడు మాత్రమే మన సంఘం అభివృద్ధి జరిగి, మన హక్కుల కోసము పోరాడి సాధించుకోవచ్చు అని అన్నారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరి ధన్యవాదాలు తెలిజేశారు. అలాగే జర్నలిస్ట సమస్యలపై నిరంతరం పోరాడుతు, కలం కార్మికులందరికి న్యాయం చేకూరేలా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఐజేయు జిల్లా నాయకులు ఏ.అశోక్, కృష్ణ, కార్యవర్గ సభ్యులు కొండ వెంకన్న, పాల్గొన్నారు.











## మంత్రి పొంగులేటికి వినుత్న రీతిలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన

### అభిమాని బత్తిని రాజశేఖర్.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : తెలంగాణ ఉద్యమకారుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమాని బత్తిని రాజశేఖర్ సోమవారం మంత్రి పొంగులేటి కి వినూత్న రీతిలో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోని గురుకుల పాఠశాల విద్యార్థినులతో హ్యాపీ బర్త్ డే పొంగులేటి శీనన్న అంటూ వందలాదిమంది విద్యార్థులను కూర్చోబెట్టి ఆకర్షించేలా శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి పొంగులేటి పై ఉన్న తన అభిమానాన్ని ఈ రకంగా చాటుకున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతగా పొంగులేటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని ఆయన చెప్పారు. స్వచ్ఛంద సంస్థను స్థాపించి ఎంతోమంది పేద కుటుంబాలను పొంగులేటి ఆదుకున్నారని అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని వారి అడుగుజాడలో మున్ముందుకు యువత సాగాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ సహకరించిన గురుకుల విద్యార్థినులకు సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనిగరపు అజయ్ కుమార్, మొగరం శివ, ఎస్కే పాషా, సందీప్ కుమార్ ముఖ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలు!!




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): సోమవారం టేకులపల్లి మండలం, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, మండలం ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో శ్రీ కోదండ రామాలయం లో అర్చకులు శ్రీ రంగం విజయ్ సాయి చక్రి చే ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, అనంతరం కేక్ కటింగ్ మరియు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భూక్య దేవా నాయక్, ఇస్లావత్ రెడ్యానాయక్, ఈది గణేష్, మోకాళ్ళ పోశాల్ ,గడ్డం మధుసుధన్ రెడ్డి, బోడ మంగీలాల్ నాయక్, బోడ సరిత, బండ్ల రజిని శ్రీనివాస్, పూర్ణ, భద్రు, రవి, సర్దార్, పోషాలు, సంజయ్, శివ, బన్సీలాల్, హన్మంతు, శ్రీనివాస్, సాయి, సేవ్య, అశోక్, లక్కినేని శ్యామ్,గుడిపూడి కృష్ణయ్య సురేందర్, శంకర్ చంద్రకళరవీందర్,బాబు,సుధాకర్,లక్ష్మయ్య,వెంకన్న, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన,మాతా శిశు ఆసుపత్రుల్లో పడకేసిన వైద్యం

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ. జె. రమేష్. హాస్పిటల్ సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నిరసన దీక్ష.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ మరియు రామవరంలో ఉన్న మాతా శిశు హాస్పిటల్స్ సమస్యలతో సతమతమవుతున్నాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ జె రమేష్ అన్నారు. కొత్తగూడెం రామవరం లో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ సమస్యలు పరిష్కరించాలని సీపీఎం టౌన్ కమిటీ ఆద్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. దీక్షను ప్రారంభిస్తూ ఏ జె రమేష్ మాట్లాడుతూ వైద్యమో నారాయణ అంటూ పేద ప్రజలు ప్రభుత్వాసుపత్రికి వస్తే సౌకర్యాలు, డాక్టర్లు లేక వెనుతిరిగి పొమ్మంటూ వెక్కిరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం, అధికారుల అసమర్థత వలన ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు లేక పేదలకు వైద్యం అందని ద్రాక్షల తయారైందని ఇటీవల కాలంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆసుపత్రిలో సర్వే నిర్వహించగా అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయనీ. ఈ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశాము. స్పందించకపోవడంతో హాస్పటల్ ఎదుట ధర్నా కూడా చేసాము. అయినా ప్రభుత్వ స్పందన శూన్యం అని ఆయన విమర్శించారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కి రోజుకి ఆరు వందల మంది వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్ కి వైద్యం కోసం వస్తున్నారని కనీసం బీపీ, షుగర్ టాబ్లెట్లు నెలకు సరిపడా సప్లై చేయడానికి కూడా మందులు అందుబాటులో లేవనీ,హాస్పిటల్ మొత్తానికి మూడు స్ట్రక్చర్లు మాత్రమే ఉన్నాయనీ అన్ని రకాల మందులు ప్రభుత్వం నుండి సప్లై లేక ప్రైవేట్ మెడికల్ షాపులకు వెళ్లి మందులు కొనుక్కోమని డాక్టర్లు సలహాలిస్తున్నారని ఆరోపించారు .వెంటిలెటర్లు కూడా సక్రమంగా పనిచేయడం లేదని. ప్రధానంగా హాస్పిటల్ లో డాక్టర్లు కొరత తీవ్రంగా వేధిస్తుందని డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వలన ట్యాంక్ నిండిపోయి మురికి నీరు బయటకు వచ్చి హాస్పటల్ మూసి నదిని తలపించేలా తయారైందని అన్నారు. దీనివలన వైద్యం కోసం హాస్పిటల్ కి వస్తే కొత్త రోగాలతో ఇంటికి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని విమర్శించారు.స్కానింగ్ సెంటర్లో డాక్టర్ లేకపోవడం వలన ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లు ఆశ్రయించి వేల రూపాయలు దారబోస్తున్నారని అన్నారు.మాతా శిశు హాస్పిటల్ గత ప్రభుత్వం హంగు ఆర్భాటాలతో కార్పొరేట్ స్థాయిలో బిల్డింగ్ నిర్మించిందని.మేడిపండు చూడు మేలిమై ఉండు... పొట్ట విప్పి చూడు పురుగులుండు చందంగా ఈ హాస్పిటల్ పరిస్థితి ఉందనీ విమర్శించారు. రంగు రంగుల భవనం తప్ప హాస్పిటల్ లో కనీస సౌకర్యాలు లేవనీ దుయ్యబట్టారు. హాస్పిటల్ ప్రారంభంలో నెలకు నాలుగు వందలు డెలివరీలు అయ్యాయి ప్రస్తుతం డాక్టర్ల కొరత వలన వంద డెలివరీలు మాత్రమే అవుతున్నాయని డెలివరీ కోసం ప్రసవ వేదనతో హాస్పిటల్ కి వచ్చిన గర్భిణీ స్త్రీలను నిర్దాక్షిణ్యంగా ఖమ్మం వరంగల్ హాస్పిటల్ కి వెళ్ళమని బలవంతంగా వెళ్లగొడుతున్నారని ఆరోపించారు. హాస్పిటల్ మొత్తానికి ఒకే బీపీ మిషన్ ఉందనీ అది కూడా పనిచేయట్లేదని కరెంటు పోతే ఆపరేషన్ బంద్ ఇది మాతా శిశు హాస్పిటల్ దుస్థితి అని అన్నారు .ట్రాన్స్ఫర్లు పేరుతో ఇక్కడనుండి డాక్టర్లు వేరే ప్రాంతానికి వెళ్లారు కానీ వారి స్థానంలో తిరిగి డాక్టర్లు రాకపోవడం వలన డాక్టర్ పోస్టులు ఖాళీగానే ఉన్నాయనీ దీనివలన సరైన వైద్యం అందట్లేదని అన్నారు. కరెంటు పోతే జనరేటర్ ఆన్ చేయడానికి కూడా డీజిల్ పోయిన దీనస్థితికి హాస్పిటల్ నెట్టి వేయబడిందని ఆరోపించారు. ప్రభుత్వ సర్వజన హాస్పిటల్ మరియు మాతా శిశు హాస్పిటల్ పేరుకే జిల్లా హాస్పిటల్స్ గా ఉన్నాయనీ మౌలిక సదుపాయాలు కల్పించడంలో డాక్టర్ పోస్టులు భర్తీ చేసి మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం స్పష్టంగా కనపడుతుందని విమర్శించారు.ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తే తప్ప ఈ హాస్పిటల్స్ బాగుపడే పరిస్థితి లేదనీ ఈ నేపథ్యంలో జిల్లా మంత్రులు జోక్యం చేసుకొని హాస్పిటల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోరాటాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం టౌన్ కార్యదర్శి లీక్కి బాలరాజు మాట్లాడుతూ హాస్పిటల్ లో కనీసం తాగడానికి మంచినీళ్లు కూడా లేని దుస్థితి దాపురించిందని అన్నారు.మహిళా ఉద్యోగులకు ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు ఏజెన్సీ జిల్లా అయిన మన జిల్లా ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందించడం కోసం సర్వజన హాస్పిటల్ మాతా శిశు హాస్పిటల్ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. అనంతరం హాస్పిటల్ సూపరిండెంట్ రాధామోహన్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రభుత్వ దృష్టికి సమస్యలు తీసుకెళ్తామని హామీ ఇచ్చి దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ జిల్లా మంత్రులు స్పందించి హాస్పిటల్ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ టౌన్ కమిటీ సభ్యులు డి వీరన్న నందిపాటి రమేష్ బి వీరభద్రం అభిమన్యు ఎంఎస్ ప్రకాష్ యన్ యస్ రాజు గడల నరసింహారావు రమేష్ బాబు పద్మ నాగకృష్ణ రాం చరణ్ ప్రశాంత్ రాములు రఘు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటరుగా నమోదు చేయించుకోవాలి

### పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ




మానుకోట జిల్లా ప్రతినిధి/(గౌతమ్ న్యూస్): రాబోయే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో భాగంగా అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు ఓటరు గా నమోదు చేసుకోవాలని పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా శాఖ అధ్యక్షులు సంకా బద్రి నారాయణ కోరారు. మహబూబాబాద్ మహబూబాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు సంకా బద్రినారాయణ మాట్లాడుతూ అన్ని మేనేజ్మెంట్ లోని ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలన్నింటిని పిఆర్టియు పరిష్కరిస్తుందని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో మంచి ఫిట్మెంట్ తో కూడిన పిఆర్సి రావడానికి, కేజీబీవీ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ రావడానికి పిఆర్టియు కృషి చేస్తుందని ఆయన అన్నారు. గురుకుల పాఠశాలలో నూతన టైం టేబుల్ వల్ల ఏర్పడిన సమస్య, డైట్ చార్జీల, కాస్మోటిక్ చార్జీల సమస్యలు ప్రభుత్వ ద్రుష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా పిఆర్టియు కృషి చేస్తుందని ఆయన అన్నారు. గురుకుల ఉపాధ్యాయులకు, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, 010 ద్వారా వేతనాలు, ఇప్పిస్తుందని ఆయన అన్నారు. ఉపాధ్యాయ సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే ఈ ప్రాంత వాసి అయినటువంటి పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగళి శ్రీపాల్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించి పి ఆర్ టి యు వ్యవస్థాపకులైన శ్యామల యాదగిరి పురిటి గడ్డ రుణం తీర్చుకోవాలన్నారు. ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల, గవర్నమెంటు మెడికల్ కళాశాల, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఐటిఐ లలో, ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు బి.గీత, కళ్లెం వెంకటరెడ్డి, గుగులోత్ హల్య నాయక్, కళ్లెం లక్ష్మారెడ్డి, మండల బాధ్యులు భూక్యా రామోజీ నాయక్, కాపరబోయిన సుజాత, మండల బాధ్యులు నాగరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

### సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు.





భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలలో విజిలెన్స్ వారోత్సవాలను ఈరోజు నుంచి నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్యఅతిథిగా హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా జిఎం గారు మాట్లాడుతూ, సంస్థలో పారదర్శకత, జవాబుదారీతనం మరియు సత్ప్రవర్తన పెంపొందించుట అనే లక్ష్యంతో సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా మన సింగరేణి సంస్థలు అక్టోబర్ 28 నుంచి నవంబర్ 02 వరకు ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జిఎం తెలియజేయడం జరిగింది. అలాగే సింగరేణి ఉద్యోగులందరూ నీతి నిజాయితీ మరియు నిబద్ధతతో పనిచేయాలని అన్నారు సింగరేణిలో ప్రతి ఒక్కరూ వారికి కేటాయించిన పనులను ఖచ్చితమైన నిబద్ధతతో ఎటువంటి లాలూచీ పడకుండా, అవినీతికి పాల్పడకుండా పనిచేయాలని అన్నారు అలాగే ఆఫీసులలో పని చేయువారు వారి వద్దకు వచ్చిన ఫైళ్లను ఆలస్యం చేయకుండా త్వరితగతి చేయాలని అదే చేస్తూ కొత్తగూడెం ఏరియాని అవినీతి రహిత ఏరియాగా తీర్చిదిద్దాలని అందుకు అందరూ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి సంస్థకు ఉత్పత్తి, లాభాలు, భద్రత, సంక్షేమంతో పాటు సంస్థలో ఎటువంటి అవినీతికి తావు లేకుండా పారదర్శికంగా అవినీతి రహితముగా విధులు నిర్వహించడం అత్యంత ముఖ్యమైన అంశమని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు."సమగ్రత సంస్కృతి - దేశ పురోభివృద్ధి" అనునది ఈ సంవత్సరం విజిలెన్స్ అవగాహన వారోత్సవాల నినాదం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఎస్.కె హుమా యున్, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం(సివిల్) సిహెచ్. రామకృష్ణ, ఎజిఎం (ఫైనాన్స్) కె. హన సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, శాఖాధిపతులు మరియు అధికారులు ఎస్ సదానందం, టి. సత్యనారాయణ, బి.మాధవ్, మదన్మోహన్, ఎం శ్రావణ్ కుమార్ మరియు జిఎం కార్యాలయ సిబ్బంది, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## బోడు గ్రామానికి ఆర్టీసీ బస్సు సర్వీస్ ప్రారంభం




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి మండలంలోని మారుమూల గ్రామాలకు కొత్తగూడెం ఆర్టీసీ డిపో బస్సు సౌకర్యం ఏర్పాటు చేసింది. మండలంలోని బోడు గ్రామం మీదుగా ఇల్లందు మండలం రామకిష్టాపురం వరకు బస్సు సౌకర్యాన్ని కొత్తగూడెం డిపో మేనేజర్ మలగం దేవేందర్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. ఉదయం కొత్తగూడెంలో 7.15 గంటలకు బయలుదేరి, బోడు మీదుగా రామకిష్టాపురంకు ఉదయం 8 .30 గంటలకు చేరుకుంటుంది. అక్కడి నుంచి నేరుగా కొత్తగూడెం చేరుకుంటుందని మేనేజర్ తెలిపారు. సాయంత్రం 4.10 గంటలకు బయలుదేరి 5.25 గంటలకు చేరుకుంటుందని తెలిపారు. ప్రయాణికుల రద్దీ పరిస్థితిని బట్టి మరిన్ని ట్రిప్పులు నడిపేందుకు చర్యలు తీసుకుంటామని మేనేజర్ తెలిపారు. గతంలో బోడు గ్రామానికి బస్సులు తిరిగేవని, తమ టార్గెట్ రాక పోవడంతో నిలిపివేశామన్నారు. ఆర్టీసీని ఆదరిస్తే ప్రయాణీకులకు సౌకర్యంగా బస్సులు నడిపిస్తామన్నారు. బోడు ప్రాంతానికి ఆర్టీసీ బస్సు ప్రారంభించడం పట్ల ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది పోరండ్ల రామనరసయ్య , బోడు గ్రామస్తులు సతీష్ , శ్రీను , సురేష్ , నరసింహారావు , సాంబయ్య , సుధీర్, శేఖర్, శివ, నారాయణ, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, సంపత్, కొండారెడ్డి, రామచంద్రం, శ్రీను, వెంకటరాములు, ఎట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా అధికారి డాక్టర్ బాలాజీ



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ ని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఇక్కడ అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు సరిపడా వ్యాక్సిన్ నిల్వలు ఉన్నాయా లేవా అడిగి తెలుసుకున్నారు వ్యాక్సిన్ నిల్వలను పరిశీలించి వివిఎం తనిఖీ చేశారు, మండలంలో నమోదవుతున్న జ్వర పీడితుల వివరాలు అడిగి తెలుసుకొని ఇబ్బంది ఉన్నచోట వైద్య శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు ఆసుపత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని గర్భిణీల నమోదు చాలా తక్కువగా ఉందని దీనిని మెరుగుపరచుకోవాలని అలాగే క్షేత్రస్థాయిలోని సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని సూచించారు.ఆస్పత్రిలోని సిబ్బంది కొరతను డిఐఓ కి దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించవలసిందిగా వైద్యాధికారి డాక్టర్ దినేష్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్, ఆయుష్ వైద్యాధికారిణి డాక్టర్ విజయ, శ్రీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణాధికారి దేవా, సూపర్వైజర్లు గుజ్జ విజయ, కౌసల్య, సింగ్, ధర్మపురి రవికుమార్, నాగలక్ష్మి, కిరణ్, కుమారి, హారిక, ల్యాబ్ టెక్నీషియన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.



## మంగళగూడెం గ్రామం లో ఘనంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు




ఖమ్మం(గౌతమ్ న్యూస్): ఖమ్మం జిల్లా రూరల్ మండల మంగళగూడెం గ్రామం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల కోసం జీవించే నాయకులను ప్రజలు ఎప్పుడు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని చెప్పారు. తమ నాయకుడికి ఎల్లప్పుడూ తోడు ఉండి కాపాడుకుంటారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు వీరల్లి అప్పారావు,నరేష్, రాము, మహేష్, వంశీ,సంపత్,సుదర్శన్,ప్రసాద్, పార్టీ శ్రేణులు, గ్రామ యూత్ నాయకులు, తదిరులు పాలుగోన్నారు.

## రైతాంగానికి ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలి

### ఎ.ఐ.పి.కె.ఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి



వరంగల్(గౌతమ్ న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు తెలంగాణ రైతాంగానికి ఇచ్చిన హామీలలో రైతు పండించిన వరి పంట క్వింటాకు 500 బోనస్ కలిపి ఇస్తానన్న హామీని తక్షణమే అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి అన్నారు. సోమవారం ఖిలా వరంగల్ తాహాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహాశీల్దార్ డి.రమేష్ కు, హన్మకొండ డిప్యూటీ తహసిల్దార్ ఎం. రంజిత్ కుమార్ కు ప్రతినిధి బృందంగా వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు పండించిన పంటకు ప్రతి క్వింటాలకు 500 బోనస్ ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఇంకా 50 శాతం అమలు కానీ రెండు లక్షల రైతు పంట రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలని కోరారు. రైతు పండించిన పంటలను మధ్యదళారీల ద్వారా కాకుండా ప్రభుత్వ రంగ సంస్థ చే కొనుగోలు చేయాలని, దళారీల బారిన పడకుండా రైతాంగాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు భరోసా చిన్న, సన్నకారు రైతులకు ఇస్తూ వారిని ప్రోత్సహించే విధంగా కాకుండా నిరుత్సాహపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో రుణమాఫీ అమలు కాక, కొత్త రుణాలు అందక ,ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులు ఇష్టారాజ్యంగా అధిక వడ్డీలకు అప్పులు ఇస్తూ రైతులను అవస్థల పాలు చేస్తూ, ఆర్థికంగా దోచుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగంలో స్వామినాథన్ కమిషన్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం వరంగల్ డివిజన్ కార్యదర్శి అర్షం సుధాకర్, సహాయ కార్యదర్శి అంకుష్, మైదం పాణి, అర్షం అశోక్ సంగేపు రాజేంద్రప్రసాద్, బి. నరసింహారావు, వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మిస్సింగ్ అయిన అమ్మాయిలను అప్పగించిన ఎస్పీఎఫ్ సిబ్బంది




వరంగల్(గౌతమ్ న్యూస్): వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ ఆవరణలో అదివారం రాత్రి ఏఎస్ ఐ ఆదినారాయణ , హెడ్ కానిస్టేబుల్ రవి , పోలీస్ కానిస్టేబుల్స్ బొట్టు కమలాకర్ , రాజ్ కుమార్ , ముజీబ్ , విజయ్ లు పెట్రోలింగ్ చేస్తూ ఉండగా సానియా మీర్జా( 11) సనా మీర్జా (8) ఇద్దరూ అమ్మాయిలు అనుమానాస్పదంగా తిరుగుతూ ఉండగా వారిని విచారించగా తప్పిపోయినట్టుగా , విచారణలో తెలిందని ఏఎస్ ఐ ఆదినారాయణ తెలిపారు. వీరి గురించి ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ లో వీరి గురించి మిస్సింగ్ కేసు ఉన్నట్టు తెలుసుకొని , ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ సీఐ కి కాల్ చేసి చెప్పగానే వెంటనే , ఇంతేజార్ గంజ్ ఏ ఎస్ ఐ సాంబయ్య అక్కడకి చేరుకున్నారు. ఎస్పీఎఫ్ ఎస్ ఐ శ్రీనివాస్ ఉత్తర్వుల మేరకు ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ ఏఎస్ ఐ సాంబయ్య వారికి అప్పగించడం జరిగింది.

## ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణం పోస్తుంది

### ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్



ఖానాపురం(గౌతమ్ న్యూస్): ఒకరి రక్తదానం మరొకరికి ప్రాణం పోస్తుందని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ అన్నారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నర్సంపేట సిటిజన్స్ క్లబ్ లో సోమవారం డీసీపీ మాట్లాడుతూ రక్తదాన శిబిరాన్ని నర్సంపేట సబ్ డివిజన్ పోలీసులు నిర్వహించారు. ఈసందర్భంగా 18సంవత్సరాలు దాటిన ప్రతి వ్యక్తి రక్తదానం చేయవచ్చునన్నారు. రక్తదానం లో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. రక్తదానం నిండు ప్రాణాన్ని కాపాడినవారవుతారని తెలిపారు.యువత, పోలీస్ సిబ్బంది భారీ సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.26 వ సారి రక్తదానం చేసిన ఏ. యస్. ఆర్. సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు ఎర్రబోయిన రాజశేఖర్ ను డీసీపీ రవీందర్ అభినందించారు. ఖానాపురం మండల కేంద్రానికి చెందిన గుండ్లపెల్లి విజయ్ కుమార్ గౌడ్ రక్తదానం చేయగా ఎస్ ఐ రఘుపతి అభినందించి ,సర్టిఫికేట్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, ఏసీపీ కిరణ్ కుమార్, సీఐలు సాయి రమణ,రమణమూర్తి,చంద్రమోహన్, సాయిరాం, ఖానాపురం ఎస్ ఐ రఘుపతి , ఎస్.ఐ లు రవికుమార్, మహేందర్, రాజేష్ వెంకటేశ్వర్లు, డివిజన్ పోలీసులు, అధికారులు ,సిబ్బంది పాల్గొన్నారు.



## మిషన్ భగీరథ నీరు వృథా.... పట్టని అధికారులు



ఖానాపురం(గౌతమ్ న్యూస్): ఇంటింటికీ తాగునీరందించేందుకు గత ప్రభుత్వం కోట్లాది రూపాయల ఖర్చుతో తీసుకువచ్చిన మిషన్ భగీరథ పథకంపై అధికారుల పర్యవేక్షణ కరువైందని ప్రజలు నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలోని గ్రామ శివారులో ఎల్దీరాజుగౌడ్ ఇంటి సమీపంలో మీషన్ భగిరథ పైపు లైన్ పగిలింది. పైపులైన్ పగిలి నెలరోజులుగా నీరు వృధాగా వెలుతుంది. ఖానాపురం- నర్సంపేట జాతీయ రహదారి వెంట మిషన్ భగీరథ నీరు కాలువలై ప్రవహిస్తున్నప్పటికి సంబందిత అధికారులకు కనిపించడం లేదా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలి నీరంతా వృథాగా రోడ్డుపై కాలువను మై మరిపిస్తుండగా, మరికొంత నీరు సైడ్ కాలువలో నుంచి సమీపంలో పంట కాలువలో పడి పోతున్నాయి. సుమారుగా రెండు, మూడు మోటార్ల నీరు వృథాగా పోతుంటే అధికారుల దృష్టి పడకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు విమర్శిస్తున్నారు. పైపులైన్ పగిలిన విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికి చర్యలు తీసుకోలేకులు దని స్థానిచెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైప్‌లైన్‌కు మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు.



# ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలి

### ఎన్ యు జే ఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగొని




మానుకోట /వేములవాడ/(గౌతమ్ న్యూస్): ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యు జే ఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగొని డిమాండ్ చేశారు. సోమవారం వేములవాడ లోని మొదటి బైపాస్ రోడ్ లోని ఇండియా టీవీ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయు) రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది సమావేశానికి టీఎస్ జేయు వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కోడం కనకయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, కోశాధికారి పాపని నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలతో పాటు హెల్త్ కార్డులు, హౌసింగ్ సొసైటీలు, అక్రిడేషన్లు తదితర అంశాల విషయంలో రాష్ట్ర స్థాయిలో ఒక పాలసీని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకు యజమాన్యాలు జీతాలు ఇవ్వాలని ఆయన కోరారు. మనకోసం మనం జనం కోసం మనంగా జర్నలిస్టులు పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఒకే జర్నలిస్టు సంఘాన్ని కాకుండా రిజిస్టర్ అయిన అన్ని సంఘాలను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వమే నేరుగా దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కొల్లూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జి.నరేష్, కోశాధికారిగా సిహెచ్ ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా జె.మల్లేశం, టీ.నరసింహ స్వామి, ఏ. శ్రీనివాస్, దూస రాజేందర్, సంయుక్త కార్యదర్శిగా సిహెచ్. దేవదాస్, ఎన్. రామకృష్ణ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా సిహెచ్. బాబు, కార్యవర్గ సభ్యులు ఆర్. రాంప్రసాద్, బి. సంజయ్, బి బాలకృష్ణ, కె. మల్లేష్, జి. గణేష్, చందు, సురేష్, నరేష్, సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా యూనియన్ జాతీయ రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

# నెక్కొండ మండలం లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

### బి.ఆర్.యస్ నేతల డిమాండ్



నర్సంపేట (గౌతమ్ న్యూస్): నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఈరోజు నెక్కొండ మండలం లో బి.ఆర్.యస్ పార్టీ మండల నాయకత్వం పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గన్ని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు హెల్త్ హబ్ గా తయారు చేయడం జరిగింది అందులో నర్సంపేటకు ఎవరు ఊహించని మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల జిల్లా హాస్పిటల్ ను ఏర్పాటుచేసి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చారు అదేవిధంగా నెక్కొండ మండలానికి కూడా సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం కోసమే ఆనాటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు గారి చేత ప్రతిపాదనలో సిద్ధం చేయడం జరిగింది దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదు,అదేవిదంగా నర్సంపేట లో ఉన్న సివిల్ హాస్పిటల్ వర్ధన్నపేట కూ తరలిస్తున్నారని సమాచారం కావున ఇప్పుడున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారు,నెక్కొండలోని సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్య సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామని వారు మాట్లాడారు,నెక్కొండ లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తే నెక్కొండ మండల ప్రజల తో పాటు చుట్టూ పక్క మండలాల పరిసర గ్రామాల పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి వీలుగా ఉంటుంది అని,వారు తెలిపారు, కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మీద దృష్టి పెట్టక కేవలం బి ఆర్ ఎస్ నాయకులను కార్యకర్తల ను అనగాదొక్కలని చూస్తున్నారని,మీరు ఎంత అనగాదొక్కలని చుసిన మా పార్టీ నాయకులు కార్యకర్తలు అంతకు రెట్టింపు ఉత్సహం తో పని చేస్తారని మాట్లాడారు,నెక్కొండ లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయకపోతే ఈ దీపావళి పండగ తరువాత మండల వ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చేస్తామని వారు తెలిపారు,ఈ కార్యక్రమం లో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ జడ్పీటీసి సరోజ హరికిషన్ నాయక్,సొసైటీ చైర్మన్ మారం రాము, నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తాటిపల్లి శివకుమార్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య,గాదె భద్రయ్య,కారింగుల సురేష్ గౌడ,వాగ్య నాయక్,లింగ్య,తోట సాంబయ్య,బొల్లెబోయిన విరస్వామి,పట్టణ మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,దాసరి శ్రీనివాస్, మాతంగి రాజు, ఖలీల్, సూరయ్య, నవీన్,తదితరులు పాల్గొన్నారు

# యువకులు అవసరమైన వరకు సోషల్ మీడియాను ఉపయోగించాలి

### ఉమెన్ సెల్ మరియు షీ టీం ఎస్సై- సునంద




మానుకోట జిల్లా ప్రతినిధి (గౌతమ్ న్యూస్): ఆన్లైన్ మోసాల పట్ల జాగ్రత్త వహించండి. చదువుకునే సమయంలో చెడు ఆలోచనలను తావివ్వద్దు. అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియాను ఉపయోగించాలి. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలపవద్దు. మహబూబాబాద్ ఉమెన్ సెల్ మరియు షీ టీం ఎస్సై- సునంద అన్నారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య ఆధ్వర్యంలో మహబూబాబాద్ షీ టీమ్స్ ఎస్సై సునంద మహబూబాబాద్ పట్టణంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల నందు ఫ్రెషర్స్ డే పార్టీ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసుల్లా మేడం ఇన్విటేషన్ మేరకు విద్యార్థినిలకు షీ టీమ్స్ గురించి అవగాహన కార్యక్రమంను, ప్రెషర్స్ డే పార్టీలో భాగంగా విద్యార్థినిలకు మహిళల భద్రత మరియు రక్షణ ర్యాగింగ్ మరియు హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు డ్రగ్స్ మొత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఎవరైనా ఈవ్ టీజింగ్ నకు గురైనప్పుడు ఎలా సంప్రదించాలి, పిటిషన్ ని ఏవిధంగా ఇవ్వాలి, మొదలగు వాటి గురించి అవగాహన కల్పించారు. మహిళలు మరియు బాలికలు మొబైల్లో ఫోటో మార్ఫింగ్ పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో సెల్ఫోన్లో ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఇటువంటి ఆన్లైన్ మోసాలకు గురి కాకుండా మిమ్మల్ని మీరే కాపాడుకోవాలని, ఆన్లైన్లో వివిధ యాప్ లో మీ ఫొటోస్ పెట్టుకోవద్దు అని, దానివల్ల మీ ఫోటోలను మార్ఫింగ్ చేసి ఆడపిల్లల్ని లైంగికంగా వేధిస్తుంటారు. కాబట్టి విద్యార్థినిలు కేవలం భవిష్యత్తు మీదనే దృష్టి పెట్టాలి తప్ప మరే ఇతర వ్యామోహాలకు ఆకర్షణలకు గురి కావద్దని షీ టీం ఎస్.ఐ సునంద సూచించారు. విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల మొత్తంగా ఉండాలని, బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా ప్రధాన కూడలిలో, చౌరస్తాలలో, బస్టాండ్, రైల్వే స్టేషన్ ముఖ్యమైన టెంపుల్స్, పార్కులు ప్రాంతాలలో నిరంతరం షీ టీంలు పనిచేస్తాయని బాధితులు100 లేదా షీ టీం నెంబర్ అయినా 8712656 935, 7901142009 నెంబర్లకు కానీ ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. భరోసా కోఆర్డినేటర్ జోష్నా మేడం ఒకసారి చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసుల్ల మేడం మరియు వారి యొక్క అధ్యాపక సిబ్బంది. షీ టీం సిబ్బంది అరుణ పార్వతి మరియు రమేష్, భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి దారి ఇజం పతనం ఖాయం




### భవిష్యత్ కమ్యూనిస్టులదే.... సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

సూర్యాపేట (గౌతమ్ న్యూస్): పెట్టుబడిదారీ ఇజం పతనం ఖాయమని, రానున్న కాలం కమ్యూనిస్టుల దేనని సిపిఐ(ఎం ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిపిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఎన్ గార్డెన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సన్నహాగా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతోపేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలో మొలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతోపేద, మధ్యతరగతి కలగకుండా చూడాలన్నారు. మూసి కాలువపై నివాసముంటున్న పేదలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి వారికి ఇల్లు నిర్మించిన తర్వాత పేదల ఇండ్లను కూల్చివేయాలని సూచించారు. రైతు బంధు, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కకు పెట్టి ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం ) నిరంతరం కష్టజీవుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సిపిఐ (ఎం ) పార్టీ గ్రామస్థాయి నుండి, ఆల్ ఇండియా స్థాయి వరకు మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల సందర్భంగా లోపాలను సవరించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని పార్టీ విస్తరణ పై దృష్టిపెడుతున్నామన్నారు. ఈ మహాసభల విజయవంతం కై ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. సిపిఐ(ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి ,సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సి పి ఐ (ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు..
## అభ్యర్థుల మూడో జాబితా విడుదల చేసిన బీజేపీ




**న్యూఢిల్లీ,:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ మూడో జాబితా విడుదలైంది. బీజేపీ మూడో జాబితాలో 25 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. అంతకుముందు పార్టీ రెండవ జాబితాలో 22 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించగా.. మొదటి జాబితాలో 99 మంది అభ్యర్థులను ప్రకటించింది. దీంతో బీజేపీ మొత్తం 146 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. మూడవ జాబితాలో పార్టీ ఆశిష్ రంజిత్ దేశ్‌ముఖ్‌ను సావ్నర్ అసెంబ్లీ స్థానం నుండి అభ్యర్థిగా నిలిపింది. నాగ్‌పూర్ సెంట్రల్ స్థానం నుంచి ప్రవీణ్ ప్రభాకరరావు దట్కేకు టికెట్ దక్కింది. నాగ్‌పూర్ నార్త్ (ఎస్సీ) నుంచి మిలింద్ పాండురంగ్ మానేకు టికెట్ ఇచ్చారు. బోరివాలి నుంచి సంజయ్ ఉపాధ్యాయ్, లాతూర్ అసెంబ్లీ స్థానం నుంచి అర్చన శైలేష్ పాటిల్ చకుర్కర్‌లకు పార్టీ టిక్కెట్ ఇచ్చింది. ఈ జాబితాలో నలుగురు మహిళా అభ్యర్థుల పేర్లు ఉండటం గమనార్హం. వెర్సోవా నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే భారతీ లవేకర్, ఘట్‌కోపర్ ఈస్ట్ నుంచి పరాగ్ షాలను బీజేపీ మళ్లీ నామినేట్ చేసింది. బోరివలి స్థానంలో బీజేపీ తన అభ్యర్థిని మార్చింది. ఎమ్మెల్యే సునీల్ రాణే టిక్కెట్‌ను రద్దు చేసి సంజయ్ ఉపాధ్యాయ్‌కు అవకాశం కల్పించారు. మహారాష్ట్రలోని నాందేడ్ లోకసభ ఉప ఎన్నికకు డా. సంతుక్ మటోత్రావ్ హంబర్డేను బీజేపీ అభ్యర్థిగా ప్రకటించింది. తాజాగా ఆ పార్టీ స్టార్ క్యాంపెయినర్ల జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి జేపీ నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, శివరాజ్ సింగ్ చౌహాన్, అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మ, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ సహా 40 మంది నేతల పేర్లు ఉన్నాయి. ఈ నేతలంతా అసెంబ్లీ ఎన్నికలు, నాందేడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు అనుకూలంగా ప్రచారం చేయనున్నారు. ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేయడానికి మంగళవారం చివరి తేదీ. నవంబర్ 20న 288 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల ఫలితాలు నవంబర్ 23న వెల్లడికానున్నాయి. 2019 అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ 105 సీట్లు, శివసేన 56 సీట్లు గెలుచుకున్నాయి. ఎన్సీపీకి 54, కాంగ్రెస్‌కు 44 సీట్లు వచ్చాయి.

## సింగరేణి స్థలాలలో పెట్రోల్ బంకులు

**హైదరాబాద్, :** సింగరేణి సంస్థ తన ఖాళీ జాగాలను లీజుకు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. సింగరేణివ్యాప్తంగా వర్తక, వాణిజ్య పరంగా గుర్తింపు పొందిన ప్రాంతాల్లోని ఖాళీ స్థలాలను అధికారులు గుర్తించారు. సింగరేణి విలువైన తన జాగాలను అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవడమే కాకుండా లీజు ద్వారా అదనపు ఆదాయం సమకూరుతుందని సింగరేణి అధికారులు భావిస్తున్నారు. ఏడు ఏరియాల్లో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు ఇంధన సంస్థల నుంచి టెండర్లను కూడా ఆహ్వానించారు. సింగరేణి ఉద్యోగులకు ఉద్యోగులకు క్వాలిటీ పెట్రోలు, డీజిల్ను అందించాలని భావించి సూపర్ బజార్ల ఆధ్వర్యంలో పెట్రోల్బంకుల ఏర్పాటుకు 2016 సెప్టెంబర్లోనే సింగరేణి నిర్ణయం తీసుకుంది. బంకుల ఏర్పాటుకు అధికారులుకసరత్తు చేశారు. అందుకు అవసరమైన స్థలాల సేకరణ కూడా చేపట్టారు. హెచ్పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీఎల్ కంపెనీలు ఒక్కో ఏరియాలో రెండు నుంచి మూడు బంకులు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపాయి. హెచ్పీసీఎల్11 పెట్రోల్ బంకుల కోసం స్థలాల సేకరణ పూర్తి చేశారు. ఒక్కో దానికి సుమారు రూ.4 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా వేశారు. స్థల సేకరణ అనంతరం 90 రోజుల్లో వీటిని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మరోవైపు వీటి ద్వారా సుమారు 900 మందికి ఉపాధి కూడా దొరుకుందని పేర్కొన్నారు. సింగరేణి ఖాళీ జాగాలపై యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. మార్కెట్ విలువ ప్రకారమే ఇంధన సంస్థకు లీజుకు కేటాయించి ఏడాదికి కొంత ఆదాయం సమకూర్చుకోనుంది. సింగరేణి ఏరియాలోని కొన్ని కార్మిక ప్రాంతాల్లో ఇంధనానికి నాలుగైదు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోంది. దీంతో యాజమాన్యం మందమర్రి (బెల్లంపల్లి ప్రాంతం), సెంటినరీ కాలనీ, గోదావరిఖని, యైటింక్లయిన్ కాలనీ, భూపాలపల్లి, మణుగూరు, కొత్తగూడెం ఏరియాల్లో బంకుల ఏర్పాటుకు ఇంధన సంస్థకు లీజుకు ఖాళీ స్థలాలను కేటాయింపునకు నిర్ణయం తీసుకుంది.ఒక్కో బంకుకు సుమారు 748 చదరపు అడుగుల నుంచి 3,617 చదరపు అడుగుల వరకు కేటాయించనుంది. 20 నుంచి 30 ఏండ్ల పాటు లీజుకు ఇవ్వనుంది. ప్రతి మూడేళ్లకు ఒకసారి దాని విలువ పెంచుకునే విధంగా అగ్రిమెంట్ చేసుకోనుంది. ప్రధానంగా నేషనల్ హైవేలు, మెయిన్ రోడ్ల పక్కన, కమర్షియల్ కాంప్లెక్స్ ల్లోని సింగరేణి ఖాళీ జాగాలను బంకులకు కేటాయించనుంది. నేషనల్ హైవే పక్కన ఉండటంతో వీటిని పెట్రోల్ బంకులకు లీజుకు ఇస్తే ఆదాయంతో పాటు కబ్జాల బారిన పడకుండా కాపాడుకోవచ్చని సింగరేణి భావిస్తోంది. కార్మిక ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తే సంస్థ కార్మికులతో పాటు ఇతర వినియోగదారులకు అందుబాటు క్వాలిటీ ఇంధనం లభించనుంది.

## రోజూ ఈ టైంలో 15 నిమిషాల పాటు
## ఎండలో నిలబడితే సమృద్ధిగా విటమిన్ డీ!



హైదరాబాద్ **(గౌతమ్ న్యూస్):** శరీరానికి విటమిన్ డీ ఎంతో అవసరం. కాల్షియం గ్రహించేందుకు, ఎముకల దృఢత్వానికి విటమిన్ డీ అవసరం. ఇది కండరాలు, నాడుల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. అయితే, ఇటీవల కాలంలో అనేక మంది ఇళ్లూ, ఆఫీసులకే పరిమితం అవుతుండటంతో విటమిన్ డీ లోపం తలెత్తుతోంది. ఫలితంగా దీర్ఘకాలిక వ్యాధుల బారినపడుతున్నారు. విటమిన్ డీ లోపం ఉన్న వాళ్లను అనేక శారీరక సమస్యలు వేధిస్తాయి. నిత్యం నీరసంగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులు బాధ పెడతాయి. శారీరక శ్రమ లేని సందర్భాల్లో కూడా ఒళ్లంతా నొప్పులుగా, నీరసంగా అనిపిస్తోందంటే విటమిన్ డీ లోపం ఉన్నట్టు సందేహించాలని నిపుణులు చెబుతున్నారు. ఇక విటమిన్ డీ లోపం సుదీర్ఘకాలం పాటు కొనసాగితే అనేక సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి వారిలో ఒస్టియోపోరోసిస్ వ్యాధి తలెత్తుతుంది. ఎముకలు బోలుగా మారి త్వరగా విరిగిపోతాయి. ఎండ తగలని వారికి విటమిన్ డీ లోపం తలెత్తే అవకాశం అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ సేపు ఇళ్లల్లో గడిపే వృద్ధులు, లేదా దీర్ఘకాలిక రోగాలతో ఇంటికే పరిమితమైన వారికి విటమిన్ డీ లోపం తలెత్తే అవకాశం అధికం. ఇక ముదురు మేని ఛాయ ఉన్న వారి శరీరంలో విటమిన్ డీ తక్కువగానే తయారవుతుందట. ఇలాంటి వారి చర్మంలో మెలనిన్ అనే పిగ్మెంట్ అధికంగా ఉండటంతో సూర్యరశ్మి తగిలినా కూడా ఆశించిన స్థాయిలో విటమిన్ డీ తయారు కాదట. ఇలాంటి వారు కచ్చితంగా నెలకోసారి విటమిన్ డీ సప్లిమెంట్లు తీసుకుంటే ఎముకల దృఢత్వానికి నిలుపుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. ఎండలో నిలబడితే విటమిన్ డీ లోపం చాలా వరకూ తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా ఉదయం 8 నుంచి 11 గంటల మధ్య కాలం ఇందుకు సరైనదని అంటున్నారు. ఈ సమయంలో కేవలం 15 నిమిషాలు ఎండలో నిలబడితే శరీరానికి తగినంత విటమిన్ డీ లభిస్తుందట. అయితే, స్లీవ్ లెస్ డ్రెస్ షార్ట్స్ వేసుకుని నిలబడి మంచి ఫలితం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.

# భయపెట్టే పచ్చదనం



పచ్చదనం కంటికి ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. భూగోళాన్ని రక్షిస్తుంది. అందుకే పెద్దఎత్తున చెట్లను పెంచాలని పర్యావరణవేత్తలు చెవిన ఇల్లు కట్టుకుని చెబుతుంటారు. కానీ, అంటార్కిటికా దీనికి భిన్నం. అక్కడ పెరుగుతున్న పచ్చదనం శాస్త్రవేత్తలను ఆందోళనకు గురిచేస్తోంది. భూగోళం భవిత ఏమిటన్న భయాన్ని కలిగిస్తోంది. ఏ వాతావరణ మార్పులను అడ్డుకోవడానికి చెట్లను పెంచాలని చెబుతారో, ఆ మార్పుల కారణంగానే అంటార్కిటికాలో పచ్చదనం పెరుగుతుండటమే దీనికి కారణం. దుప్పటి పరిచినట్టు కిలోమీటర్ల తరబడి తెల్లటి మంచు తప్ప మరేమీ కనపడని హిమఖండం అంటార్కిటికా వాతావరణ మార్పుల కారణంగా క్రమేణా వేడెక్కుతుండటంతో ఈ పరిస్థితి ఏర్పడుతోంది. ఉష్ణతాపానికి తరతరాలుగా ఇక్కడ పేరుకుపోయిన మంచు వేగంగా కరుగుతోంది. ఎంతగా అంటే, ఎప్పుడూ మైనస్ డిగ్రీలలో ఉండాల్సిన ఉష్ణోగ్రతలు వేసవిలో పది డిగ్రీల సెల్సియస్‌గా నమోదవుతున్నాయి. వేడి గాలులు కూడా వీస్తున్నాయి. భూగోళం మీద ఉష్ణోగ్రత పెరుగుదల రేటు అత్యధికంగా అంటార్కిటికాలోనే నమోదవుతున్నట్లు శాస్త్రవేత్తలు తేల్చారు. ఫలితంగా గత ఐదు సంవత్సరాల కాలంలోనే నాలుగు లక్షల మీటర్ల మేర పచ్చదనం విస్తరించింది. హిమానీ నదాలు కరుగుతున్నాయి. ఇది ఇలాగే కొనసాగితే సముద్రమట్టాలు పెరిగి భూగోళం ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుంది. ఇదొక్కటే కాదు, ప్రపంచంలోనే అతి పెద్ద ఎడారి సహారాను ఇటీవల వరదలు ముంచెత్తడం కూడా ఇటువంటి ఆందోళన కలిగించే పరిణామమే! సెప్టెంబర్ నెలలో చోటుచేసుకున్న సహారా వర్షాలు, వరదలు చర్చనీయాంశంగా మారాయి. యూనివర్శిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా శాస్త్రవేత్తలు చేసిన అధ్యయనం ప్రకారం తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులతో పాటు కలవరపరిచే వరదలు కూడా సహారా భవిష్యత్తులో భాగం కానున్నాయి. ఇసుక ప్రవాహాలకూ దారి తీసే ప్రమాదం ఉందని ఆ అధ్యయనం హెచ్చరించింది. అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందం రూపొందించిన 2024 స్టేట్ ఆఫ్ ది క్లైమేట్ రిపోర్టు ముంచుకొస్తున్న సంక్షోభం గురించి చేసిన హెచ్చరికను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంది. ఉద్గారాల నియంత్రణలో వివిధ దేశాల ప్రభుత్వాలు తమ లక్ష్యాలను చేరుకున్నప్పటికీ ప్రపంచ ఉష్ణోగ్రతల స్థాయి 2.7 సెల్సియస్ డిగ్రీలకు పెరిగే ప్రమాదం ఉందని ఈ నివేదిక హెచ్చరించింది. సౌర, పవన ఇంధనాల వినియోగం పెరుగుతున్నప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా శిలాజ ఇంధన వినియోగం తగ్గకపోగా ఏటికేడాది మరింతగా పెరుగుతోందని ఈ నివేదికలో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. మన దేశంమీద కూడా ఈ పరిణామాలు తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. గత వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలను చవి చూడగా, వర్షాకాలంలో భారీ వరదలు సృష్టించిన నష్టాలతో దేశం అతలాకుతలమైంది. కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, అస్సాంలతో పాటు మన రాష్ట్రానికి కూడా నైరుతి రుతుపవనాలు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. వరదల కారణంగా తరచూ ముంపునకు గురయ్యే ముంబై, ఢిల్లీ, బెంగళూరు వంటి మహానగరాల సరసన మన విజయవాడ కూడా చేరింది. అధికారిక లెక్కల ప్రకారం గత ఏడాదితో పోలిస్తే ఈ సంవత్సరం రుతపవనాల సంబంధిత విపత్తుల వల్ల 1,400 మంది అధికంగా ప్రాణాలు కోల్పోయారు. ఒక్క హిమాచల్ ప్రదేశ్‌లోనే 200 మంది మరణించారు. ఆస్తి నష్టం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. నివారణ చర్యల కంటే, విపత్తు అనంతర ఉపశమన చర్యలపైనే ప్రభుత్వాలు అధికంగా దృష్టి సారించడం ఈ పరిస్థితికి కారణం. వాతావరణ మార్పుల ప్రభావం అనివార్యంగా మారిన పరిస్థితుల్లో ప్రోయాక్టివ్ విధానాల అమలుకు ప్రభుత్వాలు సిద్ధం కావాల్సి ఉంది. ఈ దిశలో అవసరమైన సమగ్ర చర్యలను దేశ వ్యాప్తంగా చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. నవంబర్ నెలలో ఐక్యరాజ్యసమితి వార్షిక వాతావరణ చర్చలు (కాప్-29) అజర్‌బైజాన్‌లో జరగనున్నాయి. ఈ సమావేశంలోనైనా మన దేశం స్వతంత్ర గళం వినిపించాలి. ఉద్గారాల విషాన్ని వెదజల్లడంపై సంపన్న దేశాలను నిలదీయాలి. అటువంటి స్వతంత్ర వైఖరే వాతావరణ మార్పుల విపత్తుల నుండి మన దేశాన్ని, అంటార్కిటికా వంటి మంచు ఖండాల్ని, మొత్తం భూగోళాన్ని కాపాడుతుంది.

# ప్రాణాలతో 'జల'గాటం!



ప్రాణాధారమైన నీరు కలుషితమై జనం ఉసురుతీస్తోంది. నయా ఉదారవాద ఆర్థిక విధానాలను పోటీ పడి అమలు చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాగునీటిని అమ్మకపు సరుకుగా మార్చేశాయి. పైపులైన్ల ద్వారా అందిస్తున్న నీటిని వినియోగిస్తున్న సామాన్యులకు సర్కారు సవాలక్ష నిర్లక్ష్యాలు ఉరితాళ్లుగా మారిపోతున్నాయి. విజయనగరం జిల్లా గుర్ల మండల కేంద్రం సహా పలు ప్రాంతాల్లో విజృంభిస్తున్న డయేరియాకు ఇప్పటికే పదిమందికిపైగా బలయ్యారు. పదుల సంఖ్యలో ప్రజలు నేటికీ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. షరామామూలుగానే అధికారులు హడావిడి చేయడం ఒకరే అతిసారతో చనిపోయారని మిగిలిన వారంతా వేర్వేరు వ్యాధుల వల్ల చనిపోయారని ప్రకటించేశారు. తీరిగ్గా పది రోజులకు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ గ్రామాన్ని సందర్శించి, సమీక్ష చేసి మమ అనిపించారు. తమ ప్రభుత్వ బాధ్యత గురించి మాట్లాడకుండా గత ప్రభుత్వ తప్పిదాల వల్లనే ఈ దుస్థితి అని దాటవేయడం దారుణం. రాష్ట్రంలో ఎప్పుడు ఇటువంటి ఘటనలు జరిగినా తక్కువ చేసి చూపడం అనేది అధికార యంత్రాంగానికి ఓ అలవాటుగా మారిపోయింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో గుంటూరు జిల్లా కేంద్రంలో డయేరియా విజృంభించినప్పుడూ ఇదే తంతు కొనసాగింది. ఒకరు మినహా మిగిలిన వారంతా డయేరియా వల్ల చనిపోలేదని ప్రకటించారు. ఆ తరువాత కూడా రాష్ట్రంలో ఎక్కడో ఓ చోట డయేరియాతో మరణిస్తున్న, ఆసుపత్రి పాలవుతున్న ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. విజయనగరం జిల్లాలో కూడా పత్రికల్లో వార్తలు వచ్చే వరకూ ప్రభుత్వంలో కదలిక లేదు. వచ్చిన తరువాత సమస్యను పరిష్కరించే బదులు కప్పిపుచ్చేందుకు చేసే ప్రయత్నమే ప్రజలకు ప్రాణాంతకంగా మారింది. మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసినా అరకొరగానే వైద్యసేవలందాయి. బెంచీలపైనే పడుకోబెట్టి సెలైన్ బాటిల్స్ ఎక్కించి ఇళ్లకు పంపేశారు. అలా వైద్యం చేయించుకున్న మరో మహిళ చనిపోవడంతో ఆ గ్రామంలో, చుట్టుపక్కల గ్రామాల్లో ప్రారంభమైన భయం నేటికీ కొనసాగుతూనే ఉంది. ఆ తరువాత గరివిడి, చీపురుపల్లి మండలాలకూ ఈ వ్యాధి విస్తరించింది. చంపావతి నది నుంచి సరఫరా చేస్తున్న నీరు కలుషితం కావడమే ప్రధాన కారణం కాగా, బహిరంగ మలవిసర్జన వైపు మళ్లించడం ఉప ముఖ్యమంత్రి రాజకీయమా? అదే నిజమైతే చంపావతి నది నుంచి వెళ్లే పైపులైన్ నీటిని వినియోగించే 27 గ్రామాలకు దాదాపు 15 గ్రామాల్లో డయేరియా కేసులు ఎందుకు నమోదయ్యాయి? ఆ పైపులైన్‌కు సమీపంలో ఉన్న గుర్లలో అత్యధికంగా 200 మంది, ఇతర ప్రాంతాల్లో మరో 70 మంది వరకూ డయేరియా బారినపడ్డారు. డయేరియా వ్యాప్తికి కారణమైన బ్యాక్టీరియా తాగునీటిలో ఉందని ల్యాబ్ పరీక్షల్లోనూ వెల్లడైంది. డ్రెయిన్లలో ఉన్న పైపులైన్ల వల్ల తాగునీరు కలుషితమయ్యే అవకాశముందని అధికారులే అంగీకరిస్తున్నారు. అటువంటి పైపులైన్లను, లీకేజి అయిన పైపులను మార్పుచేయడం తక్షణావసరం. తాగునీటి పథకాల్లో ఫిల్టర్ బెడ్లు ఎప్పటికప్పుడు మార్పు చేయడం, నీటి నమూనాలను ప్రతిరోజూ సేకరించి క్లోరినేషన్, పిహెచ్ తదితర అంశాలపై పరీక్షించడం వంటి నిబంధనలను తూ.చా. తప్పక అమలు చేయాల్సి ఉంది. ఇటువంటి అంశాలపై గత ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం కాని దృష్టి పెట్టిందేమీ లేదు. డిప్యూటీ సిఎం, సీనియర్ ఐఎఎస్ అధికారి విజయానంద్ పర్యటించి, విచారించడం మంచిదే. సమస్య మూలాలను గుర్తించి, రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి దుస్థితి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. మరణించిన వారి కుటుంబాలకు, ఆసుపత్రుల పాలైన వారికి ప్రభుత్వం తగిన నష్టపరిహారాన్ని అందించాలి. నీటిని అమ్మకం సరుకుగా చూసే ప్రపంచబ్యాంకు కళ్లజోళ్లను తీసేసి.. సురక్షితమైన తాగునీటిని అందించడం తమ బాధ్యతగా ప్రభుత్వాలు గుర్తెరగాలి. అప్పుడే ఇటువంటి ఘటనలు పునరావృతం కావు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం చిత్తశుద్ధితో అందుకు చర్యలు తీసుకోవాలి. అంతేతప్ప గత ప్రభుత్వాన్ని విమర్శించడం, వారు ప్రస్తుత ప్రభుత్వంపై ప్రతి విమర్శలు గుప్పించడం వల్ల ప్రజలకు ఎలాంటి ప్రయోజనమూ వుండదు.

# అదుపులేని ఆహార ద్రవ్యోల్బణం



దేశంలోని ఆహార ద్రవ్యోల్బణం ఈ ఏడాది జులైలో 5.4 శాతానికి, ఆగస్టులో 5.6 శాతానికి 13 నెలల దిగువ స్థాయికి మందగించినప్పటికీ, సెప్టెంబర్ వచ్చేసరికి అమాంతంగా 9.2 శాతానికి పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తోంది. గ్రామీణ, పట్టణ, జాతీయ స్థాయిలో జనాభా వినియోగించే ఆహార వస్తువుల రిటైల్ ధరల్లో మార్పులు బట్టి వినియోగదారుల ఆహార ధరల సూచిక (కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ సిఎఫ్‌పిఐ) ఆధారంగా గత జులై, ఆగస్టు నెలల్లో ద్రవ్యోల్బణం మందగించినట్టు అంచనాగా తేలింది. జూన్ లో వినియోగదారుల ధరల సూచీ (సిపిఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 5.08 శాతంగా నమోదైంది. కూరగాయల ధరలు జులైలో 6.8 శాతం, ఆగస్టులో 10.7 శాతం పెరగ్గా, సెప్టెంబర్‌లో 35.9 శాతం ఒక్కసారిగా పెరిగిపోయాయి. ఈ అత్యధిక ఆహార ద్రవ్యోల్బణం కొనుగోలు శక్తి అంతగాలేని బలహీన వర్గాలపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. పప్పుధాన్యాలు సంబంధిత ఉత్పత్తుల ధరలు 2022 ఆగస్టు నుంచి రెండేళ్లుగా 7 నుంచి 17 శాతం స్థాయిలో స్థిరంగా ఉన్నప్పటికీ, 2023 జూన్ నుంచి 10 నుంచి 21 శాతం స్థాయిలో రెండంకెల వరకు పెరగడం ప్రారంభించాయి. కందులు, శనగలు, మినుములు, ధరలు బాగా పెరిగాయి. అదే విధంగా 2023 జులై నుంచి కూరగాయల ధరలు 20 శాతం కన్నా ఎక్కువగా అమాంతంగా పెరుగుతున్నాయి. మరోవైపు ఖాద్యతైలాలు (వంట నూనెలు) నెయ్యి వంటి ధరలు అత్యధిక స్థాయిలో 2023 ఫిబ్రవరి నుంచి పెరుగుతున్నాయి. దిగుమతుల సుంకాలు స్వల్పంగా తగ్గించడంతో వీటి దిగుమతులు కాస్తా పెరిగాయి. 2024 సెప్టెంబర్ నుంచి ఖాద్య తైలాలు, కొవ్వు పదార్థాల ధరలు 2.5 శాతం వరకు పెరిగాయి. కస్టమ్స్ డ్యూటీ పెంపు సెప్టెంబర్ 14 నుంచి అమలు లోకి రావడంతో వంట నూనెలు, కొవ్వు పదార్థాల ధరలు రానున్న నెలల్లో మరీ ఎక్కువగా పెరిగే అవకాశం కనిపిస్తోంది. గత ఐదేళ్ల లో శనగల దిగుమతులను నియంత్రించి, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలన్న సంకల్పంతో ముఖ్యమైన పప్పుధాన్యాలు, చమురు గింజల కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) లను 20 శాతం వరకు గణనీయంగా పెంచారు. అయితే పెసలు, నూనె గింజలు, ఆవాలు, సొయాబీన్ సాగు విస్తీర్ణం మాత్రమే క్రమంగా 13 శాతం, 34 శాతం, 9 శాతం పెరిగింది. అదే సమయంలో మిగతా ముఖ్యమైన పప్పుధాన్యాలు, నూనె గింజలు, సాగు విస్తీర్ణం



తగ్గిపోయింది. 202425 ఖరీఫ్ సీజన్‌లో ప్రధాన పప్పుధాన్యాలు, నూనె గింజలు, కనీస మద్దతు ధర 6 నుంచి 8 శాతం వరకు పెరిగింది. అయినా కొన్ని ఎంపికైన పంటల ఉత్పత్తిలో పురోగతి 2024 అక్టోబర్ 7 వరకు పరిమితంగానే ఉంది. అందువల్ల సాగు విస్తీర్ణంపై కనీస మద్దతు ధర ప్రభావం అంతగా కనిపించక అనిశ్చితి ఏర్పడింది. దీంతో ఉత్పత్తులు కూడా ఆశించినంతగా పెరగలేదు. ప్రధానమైన పప్పుధాన్యాలు, వేరుశెనగ, శనగలు, పత్తి పంటలతో పోల్చుకుంటే కందిపప్పు, శనగలు, మినుములు, సోయాబీన్, పొద్దుతిరుగుడు ఉత్పత్తులు గత నాలుగు దశాబ్దాలుగా స్తంభించిపోయాయి. వీటి సాగు నీటిపారుదల లేని, మామూలు భూములకే పరిమితమైంది. ఖరీఫ్ సీజన్‌లో పప్పుధాన్యాల సాగు విస్తీర్ణం మితంగా 7 శాతం వరకు విస్తరించగా, నూనెగింజల సాగు గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే కేవలం 2.7 శాతమే పెరిగింది. ప్రధాన పప్పుధాన్యాల్లో కందిపప్పు, పెసలు, సాగు విస్తీర్ణం మాత్రం బాగా పెరిగింది. మినుములు సాగు 8 శాతం వరకు పెరిగింది. ఇక నూనె గింజల సాగును పరిశీలిస్తే వేరుశెనగ సాగు మాత్రం 9 శాతం వరకు పెరగ్గా, సోయాబీన్ సాగు అక్టోబర్ 7 వరకు కేవలం 2.5 శాతం మాత్రమే పెరగడం గమనార్హం. పంటలను కనీస మద్దతు ధరకు ఎవరూ కొనుగోలు చేయకపోవడంతో నూనెగింజలు, పప్పుధాన్యాల సాగు వైపు రైతులు దృష్టి పెట్టడం లేదు. గత రెండేళు ్లగా నూనెగింజలు ముఖ్యంగా సొయాబీన్, పొద్దుతిరుగుడు సాగు బాగా పడిపోయింది. వీటి హోల్‌సేల్ మార్కెట్ అంతగా అనుకూలం లేదు. ప్రపంచ మార్కెట్‌లో పప్పుధాన్యాల లభ్యత పరిమితంగా ఉండటంతో పప్పుధాన్యాల దిగుమతులు కొంచెం పెరిగే అవకాశం కనిపిస్తోంది. వాతావరణ మార్పులకు తగ్గట్టు సాంకేతిక విధానాలు, ఇతర ప్రక్రియలు అవలంబించి పంటల దిగుబడులను మరింత పెంపొందించడం తప్పనిసరి. నేల, నీరు తదితర సహజ వనరులను చాలా పొదుపుగా సమర్థంగా వినియోగించుకుంటేనే సత్ఫలితాలు వస్తాయి. అలాగే రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించేలా మార్కెటింగ్ విధానాలు రవాణా సౌకర్యాలు అభివృద్ధి చేయడం కూడా ఎంతో అవసరం.